Published from Vijayawada
RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



## ఘనంగా హనుమ జయంతి వేడుకలు

లోపలి పేజీలో

విజయవాడ Vijayawada
సంపుటి:14 | సంచిక:19 | శుక్రవారం | మే 23, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-
Vol.No.14 | Issue No.19 | Friday | 23 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# మహిళల సిందూరాన్ని చెరిపిన వారిని మట్టిలో కలిపేశాం : ప్రధాని మోదీ

## దేశవ్యాప్తంగా 103 అమృత్ భారత్ స్టేషన్లు ప్రారంభించిన ప్రధాని మోదీ

రాజస్థాన్ :ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను తుదముట్టించినట్లు ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. తమ ప్రభుత్వం త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు ప్రధాని తెలిపారు. మన మహిళల సిందూరాన్ని చెరిపేసిన వాళ్లను మట్టిలో కలిపేసినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి వర్చువల్‌గా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'ఆపరేషన్ సిందూర్ పట్ల దేశ ప్రజలంతా గర్వపడుతున్నారు. త్రివిధ దళాలు చక్రవ్యూ హాలు పన్ని శత్రువులను ఉక్కిరి బిక్కిరి చేశాయి. మన మహిళల సిందూరం చెరిపేసిన



వాళ్లను మట్టిలో కలిపేశాం. పహల్గాం ఘటన కు జవాబుగా 22 నిమిషాల్లోనే ఉగ్రవాదులను మట్టుబెట్టాం. మన సాయుధ దళాలు పాక్‌ను మోకాళ్ల మీద నిలబెట్టాయి. భారత్‌లో రక్తపు టేర్లు పారించిన వాళ్లను ముక్కలు ముక్కలు చేశాం. ఆపరేషన్ సిందూర్ న్యాయానికి కొత్త రూపం. సమర్థ భారత రౌద్ర రూపం. ఉగ్ర దాడి జరిగితే, మన సమాధానం ఇలాగే ఉంటుంది. ఉగ్రవాదులకు ఇకపై ఇలాంటి జవాబే దక్కుతుంది' అని ప్రధాని మోదీ తెలిపారు.

'మోదీ ఉన్నారనేది పాక్ మరిచిపోయింది'

'పాకిస్థాన్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మన ఎంపీలు విదేశాలకు వెళ్లారు. పాకిస్థాన్ నిజ స్వరూపాన్ని మన ఎంపీలు ప్రపంచానికి చాటుతారు. పాక్ ఎప్పుడూ మనతో నేరుగా యుద్ధం చేయలేదు. దొంగదెబ్బ తీయడమే పాకిస్థాన్‌కు తెలుసు. ఇక్కడ మోదీ ఉన్నారనే సంగతి పాకిస్థాన్ మరిచిపోయినట్టుంది. రాజస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌ను ధ్వంసం చేయాలని పాక్ ప్రయత్నించింది. కానీ, రాజస్థాన్ ఎయిర్‌బేస్‌ను పాకిస్థాన్ క్షిపణులు తాకలేకపోయాయి. మన వాయుసేన మాత్రం పాక్‌లోని ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేసింది' అని మోదీ అన్నారు.

గతంలో కంటే ఆరురెట్ల అధికంగా ఖర్చు చేస్తున్నాం : మోదీ

'ఇక్కడికి కర్ణిమాత ఆశీస్సులు తీసుకుని వచ్చా. గత 12 ఏళ్లుగా దేశంలో ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించే మహాయజ్ఞం జరుగుతోంది. గతంలో కంటే ఆరు రెట్లు ఆధికంగా మౌలిక సదుపాయాలపై ఖర్చు చేస్తున్నాం. కశ్మీర్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్ వరకు మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నాం. గతంలో రైల్వేస్టేషన్లు ఎలా ఉండేవి, ఇప్పుడెలా ఉన్నాయో ఆలోచించండి. అమృత్ భారత్ స్టేషన్లను ఆయా ప్రాంతాల ప్రత్యేకతలతో నిర్మించాం. ఈ రైల్వే స్టేషన్లకు ప్రజలే యజమానులు. శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా ప్రజలదే' అని మోదీ చెప్పారు.


దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లోని 86జిల్లాల్లో అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ఆధునీకరించిన 103 రైల్వేస్టేషన్లను ప్రధాని రాజస్థాన్‌లోని బీకానేర్‌లో జెండా ఊపి వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితమిచ్చారు. తెలంగాణలో బేగంపేట, కరీంనగర్, వరంగల్, ఏపీలో సూళ్లూరుపేట రైల్వేస్టేషన్లు ఉన్నాయి. యూపీలో 19, గుజరాత్‌లో 18, మహారాష్ట్రలో 15, రాజస్థాన్‌లో 8 అమృత్ భారత్ స్టేషన్లు ఉన్నాయి. ఆ తర్వాత ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం రాజస్థాన్‌లో 26వేల కోట్లతో చేపట్టనున్న వేర్వేరు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

# మధ్యాహ్న భోజనం, టీటీడీ ప్రసాదంగా మ్యాంగో జ్యూస్

### -పంటలు, గిట్టుబాటు ధరలపై ఏర్పాటుచేసిన కేబినెట్ సబ్ కమిటీతో సీఎం చంద్రబాబు సమీక్ష
### - పంటల వారీ సాగు ప్రణాళికపై వ్యవసాయ శాఖ దృష్టి పెట్టాలని ఆదేశం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో పంటల సాగు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ల డిమాండ్‌కు అనుగుణంగా జరగాలని పంటలవారీ సాగు ప్రణాళికపై వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. హెచ్‌డీ బర్లే పొగాకు మెట్రిక్ టన్నుకు 12,000, కోకో కేజీకి 500 రూపాయలకు కొనుగోలు చేయాలన్నారు. ఫ్రూట్ జ్యూస్‌లపై జీఎస్టీ తగ్గించేలా కేంద్రంతో చర్చలు జరపాలని మ్యాంగో పల్ప్ జ్యూస్ వినియోగం పెంచేందుకు మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులతో పాటు, తిరుమలకు వచ్చే భక్తులకు అందించే అంశాన్ని పరిశీలించాలన్నారు. రైతు సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ఢిల్లీ పర్యటన ఉంటుందని సీఎం స్పష్టంచేశారు.




సాగు ప్రణాళికపై ప్రత్యేకంగా దృష్టి: పంటలు, గిట్టుబాటు ధరలపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘంతో ఉండవల్లిలోని నివాసంలో సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వ హించారు. రాష్ట్రంలో పంటల సాగు జాతీయ, అం త ర్జాతీయ మార్కెట్ల డిమాండ్‌కు అనుగుణంగా జరగా లని, ఇందుకు సంబంధించి పంటలవారీ సాగు ప్రణా ళి క పై వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఏ పంటలు ఎంతమేర విస్తీర్ణం లో సాగు చేయాలో రైతులకు ముందే చెప్పడం వల్ల డిమాండ్, సరఫరా మధ్య సమతూకం ఉంటుందని డిమాండ్ ఉన్న పంటల్ని మాత్రమే సాగు చేస్తే రైతులు నష్టపోకుండా ఉంటారన్నారు. పంటల ప్రణాళిక శాస్త్రీయంగా జరగాలని జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు, మార్కెట్లు, దిగుబడులను

మిగతా 2లో

# రూ.3 కోట్లతో రావివలస రహదారి అభివృద్ధి

### - గ్రామస్థులకు పవన్‌కల్యాణ్ హామీ
### -'మన ఊరు-మాటామంతి' కార్యక్రమం ప్రారంభించిన పవన్



### 'మన ఊరు-మాటామంతి' కార్యక్రమంలో భాగంగా శ్రీకాళం జిల్లా టెక్కలి మండలంలోని రావివలస ప్రజలతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖాముఖీ

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-

శ్రీకాకుళం జిల్లా రావివలస గ్రామస్థులతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాటామంతీ నిర్వహించారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వెండితెర వేదికగా పవన్ కల్యాణ్ వినూత్న కార్యక్రమానికి నేటి నుంచి శ్రీకారం చుట్టారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి ప్రత్యక్షప్రసారం ద్వారా ముఖాముఖిలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం కోసం గ్రామీణ ప్రజలతో నేరుగా మాట్లాడేందుకు స్థానిక సినిమా థియేటర్లు వాడుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భావించారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం రావివలస గ్రామస్థులతో మాట్లాడారు. అమలు చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రజల అభిప్రాయాలను పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.'మన ఊరు-మాటామంతి' పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులకు దగ్గరగా ఉన్న టెక్కలిలోని భవానీ థియేటర్‌లో నిర్వహించారు. రావివలస రహదారిని రూ.3 కోట్లతో అభివృద్ధి చేసేందుకు పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చారు. రావివలస, దామోదరపురం శ్మశానవాటికలకు రూ.1.20 కోట్లతో సీసీ రహదారులు, పంచాయతీలో 2.97 కి.మీ. రహదారులకు మరో రూ.5.21 కోట్లు మంజూరు చేస్తామని తెలిపారు.

మిగతా 2లో




## రేషన్ కార్డు కోసం ఎప్పుడైనా అప్లయ్ చేయవచ్చు

### - మ్యారెజ్ సర్టిఫికేట్ కూడా అవసరం లేదు'
### -విజయవాడలో పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియా సమావేశం
### - రాష్ట్రవ్యాప్తంగా మే 7 నుంచి రైస్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేపట్టినట్లు వెల్లడి

## మళ్లీ కరోనా కలకలం

### - మే నెలలోనే 182 కొవిడ్ కేసులు నమోదు



కేరళ:ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి వళ్లీ వచ్చింది. ఇప్పటి వరకు చాప కింద నీరులా ఉన్న కొవిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది. మే నెలలోనే కేరళలో 182 కొవిడ్ కేసులు నమోదయ్యాయని ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు. అత్యధికంగా కొట్టాయం జిల్లాలో 57 కేసులు నమోదైనట్లు తెలిపారు. ఎర్నాకుళంలో 34, తిరువనంతపురంలో 30 కేసులు ఉన్నట్లు చెప్పారు.

కేరళలో కొవిడ్ కేసుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత లక్షణాలతో బాధపడేవారు తప్పసరిగా మాస్క్ ధరించాలని వీణా జార్జ్ అన్నారు.

# చంద్రబాబుకు లొంగిపోయిన విజయసాయిరెడ్డి మాటకు ఏం విలువ ఉంటుంది

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

మద్యం కేసుల్లో అక్రమాలకు పాల్పడిన కేసులో బెయిల్‌పై ఉన్న చంద్రబాబు తమ మీద తప్పుడు కేసులు పెడుతున్నారని, గతంలో చేసిన అక్రమాలను జస్టిఫై చేసుకుంటూ అక్రమాలను కొనసాగించడానికి కేసులు పెడుతున్నారని వైసీపీ అధ్యక్షుడు జగన్ ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకోడానికి కేసులు పెడుతున్నారని, జూన్ 4న ఏపీలో వెన్నుపోటు దినంగా నిరసనలకు పిలుపునిచ్చారు.

వైసీపీ పాలనలో లిక్కర్ అమ్మకాలు తగ్గించామని అన్నారు జగన్. అమ్మకాలు తగ్గిస్తే లంచాలు ఇస్తారా లేకుంటే అమ్మకాలు పెంచితే లంచాలు ఇస్తారా అని ప్రశ్నించారు. కానీ చంద్రబాబు 2014 నుంచి 2019 వరకు చేసిందే అసలైన స్కామ్ అన్నారు. అందుకే అప్పట్లోనే కేసు నమోదు అయిందన్నారు. ఇప్పుడు ఆ కేసులో చంద్రాబబు బెయిల్‌పై ఉన్నారని గుర్తు చేశారు. తనపై ఉన్న కేసు లాంటిదే ఇప్పుడు తమపై కేసులు పెడుతున్నారని అన్నారు. దాన్ని బలహీనపరిచేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి స్కామ్ జరగపోయినా జరిగినట్టు మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.వైసీపీ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 33 శాతం దుకాణాలు తగ్గించామని గుర్తు చేశారు జగన్. అమ్మకాలు కూడా భారీగా పడిపోయాయని తెలిపారు. తమ హయాంలో ఒక్క మద్యం కంపెనీకి లైసెన్స్ ఇవ్వలేదని వివరించారు. ట్యాక్స్‌లు కూడా పెంచినట్టు పేర్కొ న్నారు. ఇలాంటివి చేస్తే ఎవరైనా లంచాలు ఇస్తా రా అని ప్రశ్నించారు. ఇక్కడ కంపెనీలకు లాభా లు తగ్గించడమే కాకుండా ప్రజలకు మేలు చేశామని అన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలు పెట్టి క్యూఆర్ కోడ్ విధానాం అమలు చేసి ఎలాంటి అక్రమాలు జరగకుండా అమ్మకాలు చేశామన్నారు. అసలు లిక్కర్ స్కామ్ చంద్రబాబు హయాంలోనే జరిగిందని అన్నారు జగన్ ఆరోపించారు. 2014-19 మధ్య కాకుండా ఇప్పుడు కూడా జరుగుతోందని అన్నా రు. ఇప్పుడు బియ్యం డోర్ డెలివరీ చేయడం లేదు కానీ మద్యాన్ని మాత్రం సరఫరా చేస్తున్నారని విమర్శించారు. ప్రతి చోట బెల్ట్‌షాపులు కనిపిస్తున్నాయని అన్నారు. తమ అనుచరులకు షాపులు కట్టబెట్టారని అన్నారు. అప్పుడూ ఇప్పుడూ అదే అనుసరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ఎలాంటి స్కామ్ జరగపోయినా కొందర్ని బెదిరించి భయపెట్టి తప్పుడు సాక్ష్యాలు సృష్టించి, తప్పుడు వాంగ్మూలాలతో భయాన పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆరోపించారు జగన్. చిన్న స్థాయి ఉద్యోగుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు బెదిరిస్తున్నారని ఆన్నారు. అసలు వీటితో సంబంధం లేని వ్యక్తులను కూడా కేసులో లాగి ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.

విజయసాయిరెడ్డి మాటకు విలువ ఎక్కడుంది?

చంద్రబాబుకు లొంగిపోయిన విజయసాయి రెడ్డి లాంటి వ్యక్తుల మాటకు ఎక్క విలువ ఉంటుందని ప్రశ్నించారు జగన్. కూటమికి మేలు చేసేలా తన రాజ్యసభ సీటుకు రాజీనామా చేశారన్నారు. చంద్రబాబు చేసిన ప్రలోభాలకు విజయసాయిరెడ్డి లొంగిపోయారని ఆరోపించారు.

మిగతా 2లో




## జూన్ 4న వెన్నుపోటు దినంగా రాష్ట్ర వ్యాప్త నిరసనలు

2

## రూ.3 కోట్లతో రావివలస రహదారి అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

అదే విధంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పనులపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు విన్న పవన్ కల్యాణ్, వాటిని పరిష్కరించాలంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇదే కార్యక్రమంలో అమలాపురం వెళ్తూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాటామంతీలో మంత్రి అచ్చెన్నాయుడు సైతం పాల్గొన్నారు.175 నియోజకవర్గాల గ్రామస్థులతో: పబ్లిక్- ప్రైవేట్ - పంచాయతీ - పార్టనర్‌షిప్‌తో గ్రామీణాభివృద్ధిపై పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. 175 నియోజకవర్గాల గ్రామస్థులతో ఇదే తరహాలో మాట్లాడాలని పవన్ యోచిస్తున్నారు. మొదటి దశలో రాష్ట్రంలో కొన్ని గ్రామాల ప్రజలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించాలని నిర్ణయించారు. గ్రామంలో తాగునీరు, ఆసుపత్రి, విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై చర్చిస్తున్నారు. ఇందులో భాగంగా నేడు శ్రీకాకుళం జిల్లా రావివలస గ్రామ ప్రజలతో టెక్కలిలోని సినిమా హాల్‌లో తొలి సమావేశం నిర్వహించారు.

# సంపాదకీయం

## ఆంధ్రా ఇందిరమ్మ.. సెటైరా... కాంప్లిమెంటా ..!



ఆంధ్రా ఇందిరమ్మ.. అంటూ కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్ వైఎస్ షర్మిలపై నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే.. ఇవి ఆమెను ఉద్దేశించి చేస్తున్న సెటైర్లా.. లేక నిజంగానే ఆమెను పొగడుతూ.. కాంప్లిమెంట్లు ఇస్తున్నారా? అనే విషయంపై సందేహం నెలకొంది. తాజాగా రాష్ట్రంలో ఏ సమస్యా లేనట్టుగా.. షర్మిల విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ విషయంపై ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. ఇది సమస్యే కాదని అనలేం. కానీ.. ఇది చాన్నాళ్లుగా ఉంది.పైగా దీనిపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పరిశీలన చేస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటు పరం కాకుండా చూస్తామని చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు కూడా పలు సందర్భాల్లో చెప్పారు. ఇక, వైసీపీ హయాంలో నే మొగ్గ తొడిగిన ఈ ప్రైవేటీకరణ ప్రక్రియను ఆపాలంటూ.. అప్పటి సీఎం గా జగన్ కూడా కేంద్రానికి లేఖ సంధించారు. ఇంత జరుగుతున్న ఈ విష యంపై ఇటీవల కాలం లోనే స్పందించిన షర్మిల.. తాజాగా విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు మద్దతు అంటూ.. దీక్షకు దిగారు. దీనిపై సొంత పార్టీలోనే ఆమెపై విమర్శలు వచ్చాయి. సీనియర్ నాయకులు ఎవరూ కూడా ఈ నిరసనలో పాల్గొనలేదు. అంతేకాదు.. శ్రీకాకుళానికే చెందిన కాంగ్రెస్ నాయకురాలు కిల్లి కృపారాణి వంటి వారుకూడా దూరంగానే ఉన్నారు. ఇక, మిగిలిన నాయకులు ఎవరూ కూడా షర్మిలతో కలిసి ధర్నాకు కూర్చోలేదు. సో.. ఈ పరిణామాలతో షర్మిల దీక్ష కేవలం తూతూ మంత్రంగానే సాగిందన్నది నిజం. ఇక, ప్రధాన మీడియా కూడా దీనిపై పెద్దగా ఫోకస్ చేయలేదు.ఇక.,.. పోలీసులు కూడా.. రాత్రికి రాత్రి జోక్యం చేసుకుని ఆమెను విమానాశ్రయానికి తరలించేశారు. వాస్తవానికి దీక్ష చేసిన వారిని ఆసుపత్రికి తరలిస్తారు. కానీ, షర్మిల విషయంలో అది కూడా అనవసరం అనుకున్నారో.. ఏమో.. ఆమెను హైదరాబాద్ పంపేసే ఏర్పాట్లు చేశారు. ఈ పరిణామాల క్రమం లోనే పలువురు నెటిజన్లు ఆంధ్రా ఇందిరమ్మ అంటూ కామెంట్లు చేశారు. అయితే.. దీని వెనుక సెటైర్లే ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఇందిరమ్మ కూడా.. పరిస్థితులకు తగిన విధంగా స్పందిం చ కుండా.. తనకు తోచిన విదంగా వ్యవ హరిం చిందని.. అలానే షర్మిల చేస్తున్నారన్న కోణంలో పరిశీలకులు వ్యాఖ్యాని స్తున్నారు. దీనిని బట్టి షర్మిల తాను చేసింది కరెక్టో కాదో సమీక్షించుకోవాలి.

# చంద్రబాబుకు లొంగిపోయిన విజయసాయిరెడ్డి మాటకు ఏం విలువ ఉంటుంది

మొదటిపేజీ తరువాయి

అలాంటి వ్యక్తి ఇచ్చే స్టేట్‌మెంట్‌కు ఏం విలువ ఉంటుందని ప్రశ్నించారు.

**సిన్సియర్ ఆఫీసర్‌లను జైల్లో పెట్టారు: జగన్**

లోక్‌సభ ఎంపీ, ఫ్లోర్ లీడర్ మిథున్ రెడ్డిని కూడా ఈ లిక్కర్ స్కామ్‌లోకి లాగారని అన్నారు జగన్. అసలు ఆయనకు ఆయన తండ్రికి ఆ శాఖతో ఏం సంబంధమని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడూ ఐపీఎస్, ఐఏఎస్‌లను జైల్లో పెట్టిన సందర్భాలు లేవని అన్నారు జగన్. ఇప్పుడు మాత్రం జైల్లో పెడుతూ చిత్రవధ పెడుతున్నారని ఆరోపించారు. ధనుంజయ్‌రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్పకు ఈ కేసుతో ఉన్న సంబంధం ఏంటని ప్రశ్నించారు. ధనంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి సిన్సియర్ ఆఫీసర్‌లు అని కితాబు ఇచ్చారు. అయినా వాళ్లను జైల్లో పెట్టి హింసిస్తున్నారని అన్నారు.

**పోరాటాలు కొత్తకాదు..**

వైఎస్సార్సీపీ జగన్‌కు పోరాటాలు కొత్త కాదని, అప్పట్లో అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఇబ్బందులు పెడితేనే వైఎస్సార్సీపీ పార్టీ పుట్టిందని గుర్తు చేశారు. చంద్రబాబు కేసులు కప్పి పుచ్చేందుకు ఈ కేసులు పెట్టారని ఆరోపించారు. భేతాళ విక్రమార్క కేసులతో ఏమి జరగదన్నారు. చంద్రబాబుకు మొట్టికాయలు తప్పవన్నారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామన్న చంద్రబాబు, షాపులు మొత్తం తీసేసి, దుకాణాలకు ఇచ్చే కమిషన్లను పెంచడం స్కామ్ కాదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ మాఫియాకు మద్యం దుకాణాలను అప్పగించిన తర్వాత వారి కమిషన్ పెంచడంలో స్కామ్ కాదా అని వైసీపీ అధ్యక్షుడు జగన్ ప్రశ్నించారు.

**వారి వాంగ్మూలాలకు విలువ ఏమిటి...**

బేవరేజీస్ కార్పొరేషన్ సత్యప్రసాద్ సాధారణ ఉద్యోగి, అనూష ఔట్ సోర్సింగ్ క్లరికల్ ఉద్యోగి అని వాళ్లను బెదిరించి వాంగ్మూలాలు తీసుకున్నారని, ఎండీ వాసుదేవ రెడ్డి ప్రభుత్వం తనను వేధిస్తోందని హైకోర్టులో మూడుసార్లు యాంటిసిపేటరీ బెయిల్ దరఖాస్తు చేశాడని, చివరకు అతడిని బెదిరించి లొంగదీసుకుని, స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత వారికి అనుకూలంగా స్టేట్‌మెంట్ తీసుకున్న తర్వాత బదిలీపై వెళ్లడానికి ఎన్వోసి ఇచ్చారని, వాటికి విలువ ఏముంటుందని ప్రశ్నించారు.

**సాయిరెడ్డి అమ్ముడుపోయాడు..**

విజయసాయిరెడ్డి చంద్రబాబుకు లొంగిపోయాడని, మూడున్నరేళ్ల సమయం ఉండగానే చంద్రబాబుకు మేలు చేసేందుకు రాజ్యసభకు రాజీనామా చేశాడని, వైఎస్సార్సీపీకి బలం లేదని, మళ్లీ వైసీపీ రాజ్యసభకు వెళ్లే అవకాశం లేదని తెలిసే చంద్రబాబు ప్రలోభాలకు లోనై అమ్ముడుపోయాడని జగన్ ఆరోపించారు. సాయిరెడ్డి లాంటి వాళ్లు ఇచ్చే ప్రకటనలకు ఏమి విలువ ఉంటుందన్నారు.

**రాజ్ కసిరెడ్డికి సంబంధం ఏమిటి?**

లిక్కర్ స్కామ్‌లో మరో నిందితుడిగా చెబుతున్న రాజ్ కసిరెడ్డికి బేవరేజీస్ కార్పొరేషన్‌కు ఏమి సంబంధం ఉందని జగన్ ప్రశ్నించారు.అతను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుల్లో ఒకరని, రెండేళ్ల తర్వాత ఎక్స్‌టెన్షన్ ఇచ్చింది లేదని, రాజ్ కసిరెడ్డి ప్రస్తుతం టీడీపీ ఎంపీ కేశినేని చిన్నితో కలిసి వ్యాపారాలు చేసేంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, ఇద్దరు కలిసి డైరెక్టర్లుగా ఉన్న కంపెనీలు ఉన్నాయని జగన్ ఆరోపించారు. రాజ్ కసిరెడ్డికి టీడీపీతో సన్నిహిత సంబంధాలు ఉండటంతో అతడిపై ఒత్తిడి తీసుకొచ్చి, ప్రలోభాలు పెట్టి అప్రూవర్‌గా మార్చి, వ్యతిరేకంగా అబద్దాలు చెప్పమని ఒత్తిడి చేసినా చెప్పకపోవడం వల్ల అరెస్ట్ చేసినట్టు సుప్రీం కోర్టులో పిటిషన్ ఫైల్ చేసినట్టు జగన్ ఆరోపించారు.

**మిథున్ రెడ్డి అరెస్ట్‌కు కుట్రలు..**

ప్రభుత్వం కోరినట్టు స్టేట్‌మెంట్ ఇచ్చి ఉంటే వాసుదేవరెడ్డి మాదిరే రాజ్ కసిరెడ్డిని కూడా వదిలేసి ఉండేవారన్నారు. అందరూ కలిసినట్టు గూగుల్ టేకౌట్స్‌లో నిరూపించాలని సవాలు చేశారు. తప్పుడు వాంగ్మూలాలతో కుట్రలు చేసి భేతాళ కుట్రలు చేసి అరెస్టులు చేయాలని చూస్తున్నారని, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి ఏమి సంబంధం ఉందని ప్రశ్నించారు. లోక్‌సభలో ఫ్లోర్‌లీడర్‌కు లిక్కర్ స్కామ్‌తో ఏమి సంబంధం ఉంటుందన్నారు. ధనుంజయ్ రెడ్డి, ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డిలకు లిక్కర్ స్కామ్‌లతో ఏమి సంబంధం ఉందని ప్రశ్నించారు. ఒక్క ఫైల్ సిఎంఓకు వచ్చినట్టు నిరూపించగలరా అని ప్రశ్నించారు. ధనుంజయ్ రెడ్డికి ఎక్సైజ్ శాఖతో సంబంధం లేదని, సిఎంఓలో ఫైల్ సర్క్యులేట్ అయినట్టు చంద్రబాబు నిరూపించాలన్నారు.

**కేసులో ఇరికిద్దామని...**

బాలాజీ గోవిందప్ప మల్టీ నేషనల్ కంపెనీలో పూర్తి స్థాయి డైరెక్టర్‌గా ఉన్నారని, ఆయన ఏపీలో ఉండరని, తన పనులు చక్కబెట్టేంత ఖాళీ ఉండదని, వికాన్ అనే యూరోప్ కంపెనీకి ఫుల్ టైమ్ డైరెక్టర్‌గా ఉన్నారని చెప్పారు. తన వ్యాపారాలను తన కంపెనీ డైరెక్టర్లతో చేయించుకోగలనని, భారతి సిమెంట్స్‌లో వాటాలు ఉన్నాయనే కారణంతో బాలాజీని వేధిస్తున్నారని జగన్ చెప్పారు.

కూటమి వచ్చాక జిందాల్‌ను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారని, 12దేశాల్లో ఆపరేషన్స్ చేసే కంపెనీ డైరెక్టర్‌ను అరెస్ట్ చేసి ఏమి చెప్పాలని అనుకుంటున్నారని జగన్ ప్రశ్నించారు. యూరోప్‌లో టాప్ సిమెంట్ కంపెనీకి డైరెక్టర్‌ను అక్రమ కేసులో అరెస్ట్ చేశారని, ఇప్పటికే టీడీపీ ఎమ్మెల్యేల దెబ్బకు కుమార మంగళ బిర్లా రాష్ట్రానికి నమస్కారం పెట్టారని జగన్ ఎద్దేవా చేశారు.

**మచ్చలేని అధికారులు...!**

ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి మచ్చలేని అధికారులని, వారి పిల్లలకు పెళ్లి చేసే సమయంలో అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు.పిఎస్సార్ ఆంజనేయులు డీజీ స్థాయి అధికారిని అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని, గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదని, పిఎస్సార్ రెండో కొడుక్కి పెళ్లి ఖరారైందని అవతలి వారు ఏమనుకుంటారోనని పిఎస్సార్ సతీమణి ఆందోళన చెందుతుందన్నారు.ఏపీలో డీజీ సునీల్, అడిషనల్ డీజీ సంజయ్, ఏఎస్పీ విజయ్‌పాల్, ఐజీ కాంతిరాణా, విశాల్ గున్నీ, జాషువా, రవిశంకర్ రెడ్డి, ఐజీ రఘురామిరెడ్డి, రిషాంత్ రెడ్డి సహా 199మందిని పోస్టింగులు ఇవ్వకుండా వేధిస్తున్నారని చెప్పారు. ఇప్పటి వరకు డిఎస్పీలు 42, అడిషనల్ ఎస్పీలు 27, సీఐలు 11మందికి పోస్టింగులు లేవన్నారు. ఈ తరహా వేధింపులు గతంలో ఎప్పుడూ లేవన్నారు.

# జూన్ 4న వెన్నుపోటు దినంగా రాష్ట్ర వ్యాప్త నిరసనలు

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

చంద్రబాబు సర్కారు పూర్తిగా కుంభకోణాల్లో కూరుకుపోయిందని ఆరోపించారు వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాజధాని అమరావతి నుంచి ఇసుక వరకు అన్నింటిలో స్కామ్‌లు నడిపిస్తున్నారని అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన జగన్... చంద్రబాబు ఏడాది పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చారు. అవినీతి, స్కాములు, దోపిడీ, అప్పులు, రెడ్‌బుక్ రాజ్యాంగం, బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. సంపద సృష్టిస్తామని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు విపరీతంగా దోపిడీకి పాల్పడుతున్నారని జగన్ విమర్శలు చేశారు. పాలనలోకి వచ్చి ఏడాది అయినా సంపద సృష్టించకపోవడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధి పడిపోయిందన్నారు. సంక్షేమం పూర్తిగా ఆగిపోయిందని వెల్లడించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేవలం ప్రకటనలు, మోసాలు, ప్రత్యర్థులపై ఆరోపణలతోనే కాలం గడిపారని మండిపడ్డారు. చంద్రబాబు పాలనలోకి వచ్చిన తర్వాత ప్రజల కొనుగోలు శక్తి పూర్తిగా పడిపోయిందన్నారు జగన్. రాష్ట్ర ఆదాయం కూడా భారీగా పడిపోయిందని గుర్తు చేశారు. అప్పులు చేసి ప్రజలకు మేలు చేసి, రాష్ట్ర ఆదాయం పెంచాల్సిన వ్యక్తి తన జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. కరోనా హయాంలో కూడా సంక్షేమానికి లోటు లేకుండా చూశామని ఆదాయం పడిపోకుండా చేశామ న్నా రు. తమ ఐదేళ్ల పాలనలో 3,32,671 లక్షల కోట్లు అప్పు చేస్తే ఏడాదిలోనే చంద్రబాబు 1,37,546 లక్షల కోట్లు అప్పులు చేశారని గుర్తు చేశారు. 'జూన్ 4న వెన్నుపోటు దినం'

**ప్రజలంతా పాల్గొనాలని జగన్ పిలుపు**

ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న వేళ ఆందోళన చేపట్టేందుకు వైసీపీ సిద్ధమైంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన జూన్ 4న వెన్నుపాటు దినంగా జరుపుతున్నట్టు జగన్ ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ప్రోగ్రెస్ రిపోర్ట్ చెప్పిన ఆయన... కుంభకోణాలతో ప్రజల ధనాన్ని లూటీ చేస్తున్నారని ఆరోపించారు. అందుకే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు జూన్4న వెన్నుపాటు దినంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆ రోజు జిల్లా, మండలంలోని అధికారులకు వినతి పత్రాలు ఇస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు పేర్కొన్నారు.

**పార్టీ నడపడానికి ఇబ్బంది పడుతున్నాను: జగన్**

మీడియా సమావేశంలో జగన్ చేసిన ఓ కామెంట్ ఆసక్తిగా మారింది. లిక్కర్ స్కామ్ కేసులో డబ్బులు చేతులు మారుతూ చివరికి జగన్ వద్దకే చేరానే ఆరోపణలు వినిపిస్తున్నాయని జాతీయ మీడియా ప్రశ్నించింది. దీనికి సమాధానంగా జగన్ మాట్లాడుతూ... ఆ డబ్బులు ఎక్కడ ఉన్నాయో తనకు చెప్పాలని అన్నారు. డబ్బుల్లేక పార్టీ నడపడానికి ఇబ్బంది పడుతున్నాని చెప్పుకొచ్చారు. అందుకే ఆ డబ్బులు ఎక్కడ ఉన్నాయో చెప్పడని మీడియాకు రిక్వస్ట్ చేశారు.

**మోదీ, అమిత్‌షాను కూడా అరెస్టు చేసేయొచ్చు: జగన్**

లిక్కర్ స్కామ్‌పై మాట్లాడుతూ రేపు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమిత్‌షా, మోదీపై కూడా కేసులు పెట్టొచ్చని అన్నారు. ఎవరో ఒకర్ని లొంగదీసుకొని స్టేట్మెంట్ కేసులు పెట్టి అరెస్టు చేసేయొచ్చని చెప్పుకొచ్చారు. లిక్కర్ స్కామ్‌పై మాట్లాడుతూ రేపు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమిత్‌షా, మోదీపై కూడా కేసులు పెట్టొచ్చని అన్నారు. ఎవరో ఒకర్ని లొంగదీసుకొని స్టేట్మెంట్ కేసులు పెట్టి అరెస్టు చేసేయొచ్చని చెప్పుకొచ్చారు. అసలు అలాంటి స్టేట్మెంట్‌లు ఇచ్చే వాళ్ల క్రెడిబిలిటీ ఏంటని ప్రశ్నించారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న కేసీ రెడ్డి టీడీపీ ఎంపీ కేశినేని చిన్నితో వ్యాపారాలు చేస్తున్నారని వివరించారు. ఆ వ్యక్తి తప్పుడు స్టేట్మెంట్ ఇచ్చేందుకు అంగీకరించలేదని నిందితుడిగా చేర్చి ఇప్పంది పెడుతున్నారని అన్నారు. తప్పుడు స్టేట్మెంట్ ఇచ్చేందుకు అంగీకరించినందునే వాసుదేవరెడ్డి బయట ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇలా కేసులు బుక్ చేసుకుంటూ వెళ్లే ఎవరిపైనైనా కేసులు పెట్టి లోపల వేసేయొచ్చని అన్నారు. కానీ ఒక్కటంటే ఒక్క ఆధారం కూడా చూపించలేకపోతున్నారని అన్నారు. సీఎంవో సంతకాలు చేసినట్టు ఒక్కటైనా ఆధారం ఉందా అని ప్రశ్నించారు. ఇప్పుడు అరెస్టు చేసిన వారు నేరుగా కేసులో ఉన్నట్టు ఒక్క ఆధారమైనా ఉందా అని నిలదీశారు. వైసీపీ పోరాటాల నుంచి పుట్టిందని ఇలాంటి తప్పుడు కేసులు, జైల్లు కొత్తకాదని అభిప్రాయపడ్డారు.

## రేషన్ కార్డు కోసం ఎప్పుడైనా అప్లయ్ చేయవచ్చు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

రేషన్‌కార్డు కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మే 7 నుంచి రైస్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేపట్టామని వివరించారు. ఈకేవైసీ తప్పనిసరని కేంద్రం స్పష్టం చేసిందని అలానే కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి కార్డును ఈకేవైసీ చేశామని మంత్రి వివరించారు. దేశంలో 95 శాతం ఈకేవైసీ పూర్తిచేసుకున్న రాష్ట్రం మనదేనని అన్నారు. ఇప్పటివరకు 60,000 మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేశారని ఇంక అడ్రస్సు మార్చాలని 12,500 మంది ధరఖాస్తు చేసుకున్నారని మంత్రి నాదెండ్ల వివరించారు.మ్యారెజ్ సర్టిఫికేట్ అవసరం లేదు: గ్రామ, వార్డు సచివాలయానికి రైస్ కార్డుల డేటాను అనుసంధానం చేశామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిఒక్కరికీ తెల్ల కార్డులు అందిస్తామని అలానే 4,24,59,128 మందికి జూన్‌లో తానే స్వయంగా రేషన్ కార్డులు జారీ చేస్తున్నామన వెల్లడించారు. కార్డులో మార్పులు చేసే సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయని వాటికోసం ఆందోళన చెందవద్దని సూచించారు. కార్డుదారుల సమాచారం డేటా బేస్‌లో పెట్టి ప్రజలకు స్మార్ట్ రైస్ కార్డులు అందిస్తామని స్పష్టం చేశారు. ఇంక రేషన్ కార్డు కోసం మ్యారెజ్ సర్టిఫికేట్ అవసరం లేదని అలానే పెళ్లికి సంబంధించిన పొటో కూడా అక్కర్లేదని వెల్లడించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వాటితో సంబంధం లేకుండా దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు.21 రోజుల్లోపే కార్డులు జారీ: కొన్ని ప్రాంతాలలో ఈ కారణాలతో దరఖాస్తులు వెనక్కి ఇస్తున్నట్లు తెలిసిందని ఇకపై అలా చేయకండని మంత్రి ఆదేశించారు. కార్డులో కొత్తగా పేర్లు ఎక్కించాలన్నా కూడా పరిశీలించి వెంటనే ఎక్కించాలని అన్నారు. కార్డులో ఒక పేరు తొలగించాలంటే తప్పకుండా డాక్యుమెంట్ ప్రూఫ్ ఉండాలని తెలిపారు. మహిళలు, స్త్రీలతో పాటు, ట్రాన్స్‌జండర్స్‌కు కూడా అవకాశం కల్పించామని అన్నారు. కుటుంబ సభ్యుల్లో హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ మార్పులు కూడా చేస్తున్నామని అలానే క్షేత్రస్థాయిలో తమకు వస్తున్న ఫీడ్ బ్యాక్‌ను బట్టి ఎప్పటికప్పుడు ప్రజలకు ఇబ్బంది లేకుండా మార్పులు చేస్తున్నట్లు వెల్లడించారు. అలానే కొత్త రైస్ కార్డులు జారీలో ఎక్కడా ఎటువంటి జాప్యం లేదని దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లోపే కార్డులు అందరికీ ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల తెలిపారు.

## మధ్యాహ్న భోజనం, టీటీడీ ప్రసాదంగా మ్యాంగో జ్యూస్

మొదటిపేజీ తరువాయి

ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆర్‌టీజీఎస్, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రైతుల దగ్గరున్న కోకో పంట నిల్వలను కేజీ 500 రూపాయలకు కంపెనీల ద్వారా కొనుగోలు జరిపేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. 500 కన్నా తక్కువకు రైతులు పంట అమ్మాల్సిన అవసరం లేదని అవసరమైతే ప్రభుత్వం ద్వారా నేరుగా కొనుగోళ్లు జరపాలని ఆదేశించారు. ప్రస్తుతం 1,200 మెట్రిక్ టన్నుల నుంచి 1500 మెట్రిక్ టన్నుల కోకో నిల్వలు ఉన్నాయని వీటిలో 600 మెట్రిక్ టన్నులు మాత్రమే రైతుల దగ్గర ఉన్నాయని వాటిని మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉందని అధికారులు సీఎంకు వివరించారు.దాదాపు 20వేల మిలియన్ కేజీల మేర రాష్ట్రంలో రైతుల దగ్గరున్న హెచ్‌డీ బర్లే పొగాకు నిల్వలను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం నిర్దేశించారు. పొగాకు బోర్డులో ఇందుకు సంబంధించి సెల్ ఏర్పాటు చేసి రోజువారీ కొనుగోళ్ల వివరాలను నమోదు చేస్తున్నామని అధికారులు వివరించారు. హెచ్‌డీ బర్లే, వైట్ బర్లే రకాలను టొబాకో బోర్డులో చేర్చాల్సిందిగా ఇప్పటికే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రికి లేఖ రాసిన సీఎం దిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో రైతు సమస్యలపై చర్చిస్తానని తెలిపారు.

మ్యాంగో పల్ప్‌కు సంబంధించి ఆర్డర్లు రాకపోవడంతో మామిడి రైతులు ఆందోళన చెందకుండా తక్షణమే పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలు కొనుగోలు చేసేలా చూడాలని సీఎం అధికారులకు సూ చించారు. పాత నిల్వలు కంపెనీల దగ్గర మిగిలిపోవడంతో కొత్తగా కొనుగోలు చేయడానికి ఆస్కారం లేకుండా పోయిందని అధికారులు వివరించారు. పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడమూ ఇందుకు కారణమన్నారు. సమస్య పరిష్కారానికి పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలిచ్చేలా అధికారులు చూడాలని సీఎం అన్నారు. ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్య లేదని, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేశామని అధికారులు వివరించారు. టొమాటో ప్రాసెసింగ్ యూనిట్లు పెరిగేలా ప్రోత్సహించి రైతులు ఆశించిన ధర వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారు.

## దీపం 2 పథకం రెండవ విడతలో లబ్ధిపొందిన లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ ను అందజేత

ప్రజా భూమి విశాఖపట్నం



పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం సబ్బవరం గ్రామ పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాము ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా అర్హులైన పేద కుటుంబం లో వారికీ దీపం-2 పథకము ద్వారా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్ లు అందచేయుటకు శ్రీకారము చుట్టినారు. అర్హులైన లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వము గ్యాస్ సిలిండర్ ధర భరించి ఉచితంగా సరఫరా చేస్తుంది. అందులో భాగంగా 2 వ విడతగా అందించే ఉచిత గ్యాస్ సిలిండర్ ను జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులైన పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా లబ్ది దారురాలు అయిన స్వయంవరపు పద్మ లక్ష్మి కుటుంబ సభ్యులకు అందచేసి లబ్ధిదారుని ఇంటిలో వారే స్వయంగా టీ కాచి లబ్ధిదారుని తో కలిసి టీత్రాగడం జరిగినది ఈ కార్యక్రమములో సబ్బవరం మండలం రెవెన్యూ అధికారి చిన్ని కృష్ణ , మండల ప్రజా పరిషత్ అధికారి పద్మజా , ఫౌర సరఫరాల ఉప తహసీల్దార్ అనకాపల్లి లీలా శేష కుమారి , మండల స్థాయి అధికారులు మరియు సబ్బవరం మండలం ఉమ్మడి ఎన్ డి ఎ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 307 మందికి రివార్డులను అందజేసిన నగర పోలీసు కమీషనర్



ప్రజా భూమి విశాఖపట్నం

నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, క్రైమ్ రివ్యూ మీటింగ్ నందు గత నెల ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది సేవలను ప్రోత్సహిస్తూ 307 మందికి రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేయడం జరిగినది.లినగర పోలీసు శాఖ నందు హెూంగార్డు నుండి సిఐ స్థాయి అధికారుల వరకూ వారు నిర్వహిస్తున్న విధులకు తగ్గా గుర్తింపు ఇస్తూ, ప్రతి నెలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తగు రివార్డులు అందజేసి, వారు సమర్ధవంతముగా విధులు నిర్వహిస్తూ తోటి సిబ్బందికి ప్రేరణ ఇస్తూ అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం మరింత సురక్షితముగా ఉండే దిశగా సిపి చర్యలు తీసుకున్న విషయం విధితమే.గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో, చోరీ కాబడిన సొత్తు,ఇతర వస్తువులను రికవరీ చేసి, నిందితులను అరెస్టు చేసిన పలు కేసులలో, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను అరెస్టు చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన కేసులో, సైబర్ క్రైమ్ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 307 మంది, హెూం గార్డు నుండి సీ.ఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు మంజూరు చేసి, సిబ్బంది అందరూ ప్రేరణ చెంది మరింత మెరుగ్గా విధులు నిర్వర్తించేలా ఈ రోజు క్రైమ్ మీటింగ్ కు నందు నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో రివార్డు మంజూరు ఆర్డరును ఇవ్వడం జరిగినది. విశాఖ నగరంలో ముందెన్నడూ లేని విధముగా స్వయంగా సిపి తమ ప్రతిభను గుర్తించి, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ రివార్డులు అందజేయడం పట్ల సిబ్బంది అందరూ విధులు మరింత సమర్ధవంతముగా నిర్వహించడానికి ఇది ఎంతో ప్రేరణగా ఉందని తెలుపుతూ సిపి డా.శంఖబ్రత బాగ్చికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## డిప్యూటీ మేయర్ ఛాంబర్ ప్రారంభోత్సవం

### పాల్గొన్న జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే శ్రీనివాస్

ప్రజాభూమి విశాఖపట్నం



జీవీఎంసీ లో ఇటీవల ఎన్నికైన దల్లి గోవింద రెడ్డి కి డిప్యూటీ మేయర్ ఛాంబర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ డిప్యూటీ మేయర్ ఛాంబర్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన పార్టీ నుంచి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రజలందరికీ సేవ మరింత ఎక్కువ చేసి ప్రజల మన్నులు పొందాలని అన్నారు. సందర్భంగా శాలువా వేసి ,బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మేయర్, కూటమి పెద్దలు, జనసేన పార్టీ పెద్దలు ,జనసైనికులు, అధిక సంఖ్యలో వీర మహిళలు పాల్గొన్నారు...

## డిజిటల్ విధానంలో స్త్రీ నిధి రుణాల చెల్లింపులకు శ్రీకారం

### స్త్రీ నిధి యాప్ ను ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

పేదరిక నిర్మూలనలో భాగంగా పేదల జీవనోపాధి అభివృద్ధికి అవసరమైన రుణాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న స్త్రీనిధి- ఆంధ్రప్రదేశ్, డిజిటల్ విధానం ద్వారా లబ్ధిదారులు రుణాలను చెల్లించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ, బ్యాంకుల మరియు ఇతర ఆర్థిక సంస్థలతో సహకరించి పేద మహిళలకు అవసరమైన రుణాలను మొబైల్ టెక్నాలజీ మరియు బయోమెట్రిక్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా 48 గంటలలోపు అందించేందుకు స్త్రీ నిధి చర్యలు చేపట్టింది. ఈ రుణాల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయడానికి, ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శత కొరకు మరియు చెల్లింపుల భద్రతా కోణంలో లబ్ధిదారులు పురోగతిని సాధించడం కోసం స్త్రీనిధి మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా "%హ్స్త్రీవవ చీఅఎస్త్రఱ%" పేరుతో ఒక డిజిటల్ యాప్ ను రూపొందించినట్లు స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్ తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసినటువంటి రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (%బాజుౡా%) మంత్రి, శ్రీ కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వీర్యం అయిన సెర్ప్ విభాగానికి పూర్వ వైభవం తీసుకురావడానికి అధికారులు చేస్తున్న కృషిని అభినందించారు. నిరక్షరాస్యత వలన గ్రామాల్లో మహిళలు తాము పొందిన రుణాలను తిరిగి సాంప్రదాయ పద్దతిలో చెల్లింపులు జరపడం వలన చాలా రోజుల సమయం వృధా అవడంతో పాటు, ఆర్థిక లావాదేవీలపై అవగాహనా లోపం మరియు తాము ఎంత రుణాలను తిరిగి చెల్లించాము వంటి అంశాలపై స్పష్టత లేకపోవడం కారణంగా వారు మోసానికి గురికావచ్చు తద్వారా వారిపై మరింత ఆర్థిక భారం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ మహిళల ఆర్థిక పురోగతిని మరింత వేగవంతం చేయడం కోసం మరియు వారిని మైక్రో ఫైనాన్స్ భారిన పడకుండా కాపాడటం కోసం స్త్రీనిధి సంస్థ ఆధునిక సాంకేతికత వైపు అడుగులు వేయడం హర్షనీయంశం అని అన్నారు. డిజిటల్ విధానం లో స్త్రీ నిధి యాప్ ద్వారా చెల్లింపుల సౌకర్యాన్ని కల్పించడం ద్వారా లబ్దిదారులకు మేలు చేకూరుతుందన్నారు. అంతేకాకుండా %బా౦+% సభ్యులు నేరుగా ఈ యాప్ ను వాడేందుకు వారికీ పూర్తి అవగాహన కల్పించే దిశగా స్త్రీనిధి అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా యాప్ ను అమలులోకి తీసుకురావడానికి %జూ=% ఫండ్స్ ద్వారా సహకరంచిన బ్యాంకింగ్ భాగస్వాములను అభినందించారు. లావాదేవీలకు సంబంధించిన విషయంలో ఎలాంటి పొరపచ్చాలు జరగకుండా బ్యాంకు వారు జాగ్రత్త వహించాలని కోరారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సంస్థ, బ్యాంకు అధికారులు మరియు %బా౦+% సభ్యుల మధ్యన "%హ్స్త్రీవవ చీఅఎస్త్రఱ%" యాప్ ను ప్రారంభించారు. భవిష్యత్తులో ఈ స్త్రీనిది యాప్ ను విజయవంతంగా ముందుకు తీసుకు వెళ్ళడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ఒక స్వయం సహాయక సభ్యురాలు మంత్రిగారి ఆధ్వర్యంలో యాప్ ద్వారా ప్రత్యక్షంగా యాప్ డౌన్లోడ్, లాగిన్ ప్రక్రియ, చెల్లింపు లావాదేవీ చేసి చూపించడం జరిగింది. డిజిటల్ విధానంలో రీపేమెంట్ యాప్ తీసుకురావడాన్ని స్వాగతిస్తూ స్త్రీనిది సిబ్బందిని అభినందించారు.

## యోగాంధ్ర స్ట్రీట్‌గా బీఆర్‌టీఎస్ రోడ్డు!- జూన్ 21 వరకు రోజూ ఉదయం ప్రత్యేక యోగా కార్యక్రమాలు

- ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలి
- ప్రతిఒక్కరూ మరో ముగ్గురిని యోగాచరణ దిశగా ప్రోత్సహించాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో కనీసం రెండుకోట్ల మందికి యోగాలో ప్రవేశం లక్ష్యంతో మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర ప్రచార కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని.. ఇందులో భాగంగా జిల్లాలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విజయవాడలోని బీఆర్‌టీఎస్ రోడ్డులో రోజూ ఉదయం 5.30 గంటల నుంచి 7.30 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా గురువారం విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బీఆర్‌టీఎస్ రోడ్డు-సత్యనారాయణపురం వద్ద ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం జరిగింది. ఇందులో కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొని యోగాసనాలను సాధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మనిషి జీవన నాణ్యతను పెంచేందుకు, శ్రేయస్సుకు యోగా గొప్ప మార్గమని.. రోజూ యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతివృత్తం ఆధారిత యోగా సెషన్లతో పాటు వివిధ పర్యాటక ప్రాంతాల్లోనూ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ట్రైనర్లు, పౌరుల రిజిస్ట్రేషన్‌కు ఏర్పాటు చేస్తున్నామని.. ఈ నెల రోజుల పాటు యోగాసనాల అభ్యసనతో పాటు ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కార్, ప్రాణాయామ ప్రదర్శన, గ్రూప్ యోగా, ఆర్టిస్టిక్ యోగా.. ఇలా వివిధ విభాగాల్లో పోటీలు కూడా నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో జరిగే కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని.. జీవితాంతం యోగాను ఆచరిస్తూ, ఆచరింపజేస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవాలని, ప్రతిఒక్కరూ మరో ముగ్గురిని యోగాచరణ దిశగా ప్రోత్సహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

**మన చారిత్రక సంపదను సద్వినియోగం చేసుకోవాలి: మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర**

యోగా అనేది భారతీయ వారసత్వ, చారిత్రక సంపద అని.. ఈ సంపదను సద్వినియోగం చేసుకొని.. శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారుకావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. యోగా అభ్యసనను ఏ ఒక్క రోజుకో పరిమితం చేయకుండా జీవితాంతం ప్రతిరోజూ యోగాను ఆచరించడం వల్ల కొత్త ఉత్తేజంతో మంచి ఫలితాలు సాధించొచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, కె.ప్రభుదాస్, కె.షమ్మీ తదితరులు పాల్గొన్నారు.

## నేటి సెలబ్రేటిల్లో అత్యధికులు చరిత్ర హీనులు..మతాన్ని నమ్ముకున్నోడు రాక్షసుడు

**ధర్మాన్ని నమ్ముకున్నోడు మనిషి ..**

**రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



భారతీయుల సాహస మరణం దేశ భద్రతకై వుండాలి . దేశ ద్రోహం కై ఉండరాదు .భారతీయ తల్లిదండ్రులు బిడ్డల పెంపకంలో దేశ భక్తిని నింపాలి . అక్కరకు లేని గారం, ప్రేమతో ఉండరాదు .

భారతీయుల పాఠ్యంశాల్లో స్వదేశీ చారిత్రిక త్యాగాలను , పోరాటాలను ఒక సబ్జెక్ట్ గా పెట్టాలి . ప్రస్తుత భారతీయ పాఠ్యంశాల్లో భారత్ ను ఆక్రమించుకున్న ఆక్రమ దారులుకు వున్న ప్రధాన్యత మన భారతీయుల త్యాగాలు పోరాటాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వక పోవటం భారతీయుల దురదృష్టం... భారత్ లో మతసామరస్యంతో పాటుగా దేశ రక్షణ ప్రతి భారతీయుడు జన్మ కర్తవ్యం అని పాఠ్యంసాల ద్వారా తెలియ చేయాలి .

భారతదేశంలో ప్రస్తుతం అమల్లో వున్నటు వంటి బూజపట్టిన కొన్ని వ్యవస్థలను రద్దు చేసి ప్రజలకు ప్రభుత్వాలపై పూర్తి నమ్మకం కల్పించాలి .

దేశ ద్రోహం చేయని ఏకైక పౌరులు భారతీయులు అని ప్రపంచానికి తెలియ చేయాలి . అందుకు ప్రస్తుత పాలకులను పూర్తిగా సంస్కరించుకోవాలి ..

మత గ్రంధాల కన్నా సంస్కృతి, సాంప్రదాయలే పవిత్ర మైనవి అవే దైవ సందేసాలను తెలిపే గురువులను , భోదకులను మాత్రమే ప్రజలు ప్రోత్సాహించాలి .ఆధిపత్య ధోరణికి తావులేని దైవ ప్రార్ధకులకు మాత్రమే దైవ అనుగ్రహం దక్కుతుంది . దైవం వుందని (బ తి కే వా ం ం వ నా న వ త్వా న్ని జయిస్తారు. లేదని బ్రతికే వారు రాక్షసులుగా ఆకారణ వ ం ం ణా ా ల క ం చేరుకుంటారు .

ప్రస్తుతం దైవ ప్రాగణాలకు వెళ్లె వారు , దీక్షలకు పూనే వారు వారిలో గల అత్యాశ , దుర్బుద్దిని, స్వార్థం, క్రూరత్వం, మోసం వంటి వాటిని వదులు కున్న వారికే దైవ ఆశీస్సులు దక్కుతాయని చారిత్రిక ఋజువులు వున్నాయి . లేని వారికి దరిద్ర్యం , అనారోగ్యాలు నిత్యం వెంటాడుతుంటాయి.ప్రకృతిని కాపాడుకోకుండా దైవ ఆశీస్సులు పొందాలనుకునే వారు మూర్ఖులు . అజ్ఞానులు . వారిని అనుసరించటం పాతాళ దరిద్రులుగా మిగులుతారు .

ప్రకృతిని కాపాడుకునే వారికి , పాలనను కలుషితం చేయని వారికి దైవ శక్తి నిత్యం తోడుగా ఉంటుంది . భారతీయ మహిళ ప్రకృతి లో ఒక భాగం అని నమ్మాలి. స్త్రీని రక్షించే వారి వద్దను , మాతృత్వాన్ని గెలిచే మహిళ వద్దను సంకల్ప శక్తి, వాక్ శుద్ధి మెండుగా ఉంటాయి . దురదృష్ట వసాత్తు భారతీయ మహిళ హక్కులు , శృతిమించిన స్వేచ్ఛ అంటు తన శక్తిని తనే కోల్పోతుంది .

మతం మనుషులను నాశనం చేస్తుంది . ధర్మం వ్యవస్థలను , సమాజాన్ని నిరంతరం కాపడుతుంది . బిడ్డలకు మంచి ఉత్తమ భవిష్యత్ ను ఇస్తుంది .

నేటి కలియుగ యుగంలో సెలబ్రేటీస్ గా చాలామణి అవుతున్న వారిలో అనేకులు రాక్షసులు . సన్యాసులు లేనని, వీరు బ్రతుకు జీవితాన్ని మాత్రమే గెలుస్తారు. మరణాన్ని గెలవలేరు . ప్రపంచంలో ఏకైక దైవ శక్తి గల దేశం ఒక్క అఖండ భారతదేశం మాత్రమే . భారత్ ను శాసిస్తున్నది మాత్రమే పాలకులు . రక్షిస్తున్నది కాపాడుతున్నది మాత్రం దైవ శక్తి అని నమ్మాలి. దైవ రహస్యం ఉత్తమ గురువు ఆంతర్యం పై పరిశోధనలు జరపాలనుకోవటం విద్రోహం వంటిది . మంచిని పంచాలనుకోవటం సామాజిక భాద్యతా దృక్పధం వంటిది . నేడు పవిత్ర గ్రంధాలు అనుకుంటున్నటు వంటిని ఎప్పుడో కొంతమంది కలుషిత భోదకులు నాశనం చేసేసారు . నేడు వున్నది ధర్మం ఒక్కటే మిగిలి వుంది . మతం కోసం ఆధిపత్య పోరు సాగించే వర్గాలు అన్ని రాక్షస తెగలు . ధర్మం కోసం పోరాడే వర్గాలు అన్ని మనుష్య తెగలు .

రాసాయినిక కలుషిత నైవేధ్యాలను దైవానికి అర్పిస్తు దైవ ఆశీస్సులు దక్కాలనుకునే మూర్ఖులుకు దైవ అనుగ్రహం దక్కుతుందా... అబద్దాన్ని నిజం గాను , నిజంను అబద్ధంగాను బ్రతికే బానిసలుగా మార్చేసిన ప్రస్తుత పాలకులు . ఆశాస్త్రియతను శాస్త్రియతగా నమ్ముతున్న నేటి సమాజానజం మార్పును కోరుకోవాలి . అప్పుడే సామాజిక భద్రత, మానవ భద్రత సాధ్యం . ఉన్న భూ గ్రహాన్ని పూర్తిగా పాడు చేసుకుంటు మరో కొత్త గ్రహాన్ని అన్వేషయించుకుంటున్న ప్రపంచ మేతావులు ఈ కలియుగం లోనే ఉన్నారా !

పూర్తి స్థాయి భద్రత , ఆరోగ్యం, పేదరికం లేని జీవితం , మత సామరస్యాన్ని కొరకునే దేశ భక్తులకు రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ను ప్రోత్సహించండి .

## ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో రాజకీయ పక్షాలు సహకరించాలి

- అర్హులైన యువతను ఓటర్లుగా నమోదు దిశగా ప్రోత్సహించాలి
- డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో రాజకీయ పక్షాలు అధికారులకు సహకరించాలని, అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.

గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్వో లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. ఈసీఐ ఆదేశాల మేరకు ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈఆర్వో, డీఈవో, సీఈవో తమతమ పరిధిలో ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పక్షాలు వారి బూత్ లెవెల్ అసిస్టెంట్లకు సూచనలు చేసి వారి పరిధిలోని బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేసుకొని అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు సహకరించాల్సిందిగా కోరారు. ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఎవరైనా మరణించినా, శాశ్వతంగా వలస వెళ్లినా వారి పేర్లను బీఎల్‌వోకు తెలియపరచాలన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా మార్పులు, ఓటరు కార్డులో ఏవైనా తప్పులు ఉంటే వారి విషయమై ఫారం-8 నమోదు చేసి, సరిచేసేందుకు సహకరించాల్సిందిగా కోరారు. జిల్లాలో ఫారం 6, ఫారం 7, ఫారం 8 అర్జీలకు సంబంధించిన వివరాలను తెలియజేసి సమాచారాన్ని రాజకీయ పక్షాలకు అందజేశారు. రాష్ట్రానికి సంబంధించి శ్రీకాకుళం నుంచి బాపట్ల జిల్లా వరకు 1 నుంచి 100 నంబర్ల నియోజకవర్గాల వరకు ఒక్కో నియోజకవర్గం నుంచి ఒక్కో బీఎల్‌వో లేదా బీఎల్‌వో సూపర్‌వైజర్‌కు జూన్ 12-13 తేదీల్లో న్యూఢిల్లీలో మొదటి విడత శిక్షణ ఉంటుందని ఎన్నికల సంఘం తెలియజేసినట్లు వివరించారు. సమావేశంలో రాజకీయ పక్షాల ప్రతినిధుల సందేహాలను డీఆర్వో నివృత్తి చేశారు.సమావేశంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సలీమ్, డీవీ కృష్ణ (సీపీఎం), కె.పరమేశ్వరరావు (ఆప్), తరుణ్ కాకాని (బీజేపీ), బి.అనిల్ (టీడీపీ), జె.శ్రీనివాస్ (జనసేన) పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రోస్టర్లో మాదిగలకు తీవ్ర అన్యాయం!..

**చట్టంలో మార్పులు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తం ఆందోళనలు చేస్తాం!...**

**ఏ పి యమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వర రావు(మాదిగ)!...**

ప్రజా భూమి విశాఖపట్నం



విశాఖపట్నం గురువారం ఉదయం నగరంలో ప్రముఖ హెూటల్లో పెద్దాడ రమణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వర రావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ "రిజర్వేషన్లు సక్రమంగా అందని కులాలకి వర్గీకరణ మొదటి వరసలో రిజర్వేషన్లు ఇవ్వమని సుప్రీం కోర్టు చెప్పిందని, అందుకు బిన్నంగా వర్గీకరణ రోస్టర్ పాయింట్ల పేరుతో మొదటి వరుసలో రిజర్వేషన్లు అనుభవించిన మాలలకి 8, మాదిగలకి 6 ఇస్తామని చంద్రబాబు చెప్పడం ఇదేం సామాజిక న్యాయం అని విమర్శించారు.తెలుగుదేశం గెలుపుకి మాదిగలు కృషి చేస్తే తెలుగుదేశం ఓటమికి పనిచేసిన మాలలకి వర్గీకరణ పేరుతో పెద్దపీట వేసి మాదిగలకు తీవ్ర అన్యాయం చేయడం మాదిగలను నమ్మించి మోసం చేయడమేనని చంద్రబాబుని విమర్శించారు.తెలంగాణలో 11% రిజర్వేషన్లు మాదిగలకు ఇవ్వాలని రేవంత్ రెడ్డిని అడిగిన మందా కృష్ణ ఆంధ్రాలో. 6% మాదిగలకు ఇస్తామన్న చంద్రబాబుని ఎందుకు ప్రశ్నించలేదని పేరుపోగు నిలదీశారు. మందా కృష్ణ స్వార్ధ ప్రయోజనాల కోసం 30 ఏళ్ళ వర్గీకరణ ఉద్యమాన్ని చంద్రబాబుకి అమ్ముకుని మాలలతో రాజీ ఒప్పందం కుదుర్చుకుని ఆంధ్రా మాదిగలకు అన్యాయం చేసిన మాదిగ జాతి ద్రోహి మందా కృష్ణకు ఆంధ్రలో తిరిగే అర్హత లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగింది సంబరాలు చేసుకోండి అని మందా కృష్ణ పిలుపునివ్వడం సిగ్గుచేటు అన్నారు.మందా కృష్ణని అడ్డుపెట్టుకుని ఆంధ్రా మాదిగలకు చంద్రబాబు అన్యాయం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణపై కడపలో జరిగే మహనాడులో మాదిగలకు సమన్యాయం చేస్తానని చంద్రబాబు ప్రకటన చేయాలని వెంకటేశ్వర రావు మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధనకై జూన్ 05న అమరావతిలో ఆంధ్ర రాష్ట్ర మాదిగ సంఘాల రాష్ట్ర స్థాయి సమావేశం జరపతలపెట్టామని మాదిగల సంఘాల నాయకులతో చర్చించి భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని వెంకటేశ్వర రావు మాదిగ తెలిపారు. ఈ సమావేశంలో ఏ పి యమ్ ఆర్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పెళ్లి బస్సు కు బ్రేక్ పైపు పగిలి పెద్ద ప్రమాదం నుండి బయటపడ్డ బృందం

ప్రజాభూమి, కామవరపుకోట



పెళ్లి బస్సుకు బ్రేక్ పైపు పగిలి పెళ్లి బృందం పెద్ద ప్రమాదం నుండి త్రుటిలో తప్పించుకుంది. వివరాల్లోకి వెళితే జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన బస్సు వడ్లపల్లి వద్ద ఆగిపోయింది. జంగారెడ్డి గూడెం మండలం శ్రీనివాస్ పురం నుండి పెదవేగి మండలం కొండలరావు పాలెం పెళ్లి నిమిత్తం బస్సును మాట్లాడుకున్నారు. మార్గమధ్యంలో బస్సు ఆగిపోవడం తో పెళ్లికి వెళ్లాల్సిన బంధువులందరూ దిగాలు చెందారు. కాలం చెల్లిన బస్సులు పెళ్లి వారికి పంపించడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి పెళ్ళికి వెళ్లకుండా బస్సు కారణంగా ఆగిపోయినట్టు తెలిపారు. జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన బస్సులు ప్రతినిత్యం ఏదో ఒక ప్రాంతంలో మొరాయిస్తున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. మంచి కండిషన్ లో ఉన్న బస్సులను నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. బ్రేక్ వైర్ పగిలి పెద్ద ప్రమాదం నుండి తప్పించుకున్నామని పెళ్లి బృందంలోని ప్రయాణికులు వాపోయారు. ప్రైవేటు బస్సులను ఆశ్రయించకుండగా ప్రభుత్వ బస్సులను ఆశ్రయించిన ప్రమాదాలు కొనితెచ్చుకున్నట్లు ఉంటుందని వాపోతున్నారు. ఇప్పటికైనా జంగారెడ్డిగూడెం డిపోలోని కాలం చెల్లిని బస్సులను పక్కనపెట్టి కండిషన్లో ఉన్న బస్సులు నడపాలని కోరుతున్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జై హనుమాన్ శోభాయాత్ర

ప్రజా భూమి, జీలుగుమిల్లి



స్థానిక ఆంజనేయస్వామి ఆలయం నుండి బైక్ ర్యాలీని బిజెపి జిల్లా కార్యదర్శి చాటారతి ప్రసాదు, జీలుగుమిల్లి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. నేడు హనుమాన్ జయంతో ఉత్సవం సందర్భంగా సందర్భంగా జీలుగుమిల్లి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో. " హనుమాన్ శోభ బైక్ ర్యాలీ నిర్వహించారు. జైశ్రీరామ్,పవనసుత హనుమాన్ కి జై, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో.. జీలుగుమిల్లి తాటాకులగూడెం, చంద్రమ్మ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. జగదంబ ఆలయం వద్ద బైక్ ర్యాలీ నిర్వహించి, జైశ్రీరామ్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో వేదుల జనార్ధన్, ఎస్సై నవీన్ కుమార్, చా ట్రాతి ప్రసాదు, గుడ్ల రాము, కోలా ధర్మరాజు, కొప్పుల అన్నవరం, బొంతు నాగరాజు, చి ట్లూరి చందర్రావు, కక్కిరాల మురళి, కొత్తూరు మోహన్ రావు,నెలటూరి సత్యం, పాముల ప్రసాద్, రామకృష్ణ,గంధం నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా అమ్మవార్లు పోతురాజులు విగ్రహాలు ప్రతిష్ట

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం త బ్సి వారి గూడెం లో గిరిజనులచే ముత్యాలమ్మ తల్లి, పోతురాజు & ఆంజనేయ స్వామి విగ్రహాల యొక్క ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. గిరిజ నుల అర్చక గురువు కురసం శివ కృష్ణ( సత్తుపల్లి చానమిల్లి ) యొక్క ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక,ధార్మిక చైతన్యస్వరూపంతో జరిగింది. గత మూడు రోజులుగా గ్రామంలో హెూమాలు, యజ్ఞాలు ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు సంరక్షించుకొనుటకు గ్రామదేవతలను ఆరాధించుకోవాలి. ఈ కార్యక్రమంలో మొ డియం చల్లారావు,కొమరం పోతురాజు, కొంచెం పరమేశ్వరరావు, కాకి వెంకటేశ్వరరావు, కురసం పాలరావు, బరగడ రాజు, వేదుల జనార్ధన రావు, పంపన వెంకటేశ్వరరావు తదితరులు. గిరిజనులు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా. గ్రామం అంతా కూడా ఆధ్యాత్మిక వాతావరణంతో, కాషాయ జెండాలతో రెపరెపలాడే . ఈ సందర్భంగా అన్న సమారాధన నిర్వహింప చేశారు.

## లక్ష్మీపురం అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ జయంతి వేడుకలు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొల్లూరు రాంబాబు ఆధ్వర్యంలోని అభయ ఆంజనేయ స్వామి విగ్రహానికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. మెడికల్ క్యాంపు వందలాది మంది సద్వినియోగం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణ పరిసర ప్రాంతంలో కోలాట బృందాలు నృత్యాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం కోసం లక్ష్మీపురం, దర్భ గూడెం, ఏ పాలెం, జీలుగుమిల్లి, తాడువాయి నుండి వందలాది మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో రాంబాబు ఆధ్వర్యంలో మహా అన్న సమారాధన నిర్వహించారు.

## సకాలంలో రైతాంగానికి విత్తనాలు ఎరువులు రుణాలు మంజూరు చేయాలి. - సిరికొండ రామారావు


ప్రజాభూమి, వేలేరుపాడు,



రాబోయే వ్యవసాయ సీజన్లో రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, రుణాలు సకాలంలో అందించి రైతాంగాన్నీ ఆదుకోవాలని ఆలిండియా ఐక్య రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి సిరికొండ రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని సొంది గొల్లగూడెం గ్రామంలో రైతు సంఘం జనరల్ బాడీ సమావేశం దుర్గయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిరికొండ రామారావు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ తీసుకొచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలు నూతన మార్కెట్ చట్టం ఇవన్నీ రైతాంగానికి వ్యవసాయం నుండి దూరం చేసి ,భూములన్నింటినీ కార్పోరేట్ సంస్థకు అప్పచెప్పేందుకు కుట్రలు పన్నుతున్నారని, ఇప్పటికే అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతున్నారని ,అనేక కుటుంబాలు వ్యవసాయం నుండి తప్పుకుని వ్యవసాయ కూలీలుగా మారిపోతున్నారని, పట్టణాల్లో వాచ్మెన్ గా రైతులు జీవిస్తున్నారని, రైతే రాజు అని చెప్పిన ప్రభుత్వాలకు రైతు రోడ్డున పడ్డది ,ఇంకా కనపడలేదా? అని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గతంలో రైతులకు ఇచ్చిన రైతు భరోసా పథకాన్ని అన్నదాత సుఖీభవ పథకం కింద మార్చి 20,000 ఇస్తానని చెబుతున్నప్పటికీ, ఒక సంవత్సరం రైతులకు ఏమీ ఇవ్వకుండా మోసం చేసిందని ,పోయిన సంవత్సరం ఈ సంవత్సరం కలిపి రైతులకు 40 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ,పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని. పట్టాలు ఉండి చనిపోయిన రైతు కుటుంబాలకు వారి వారసులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయాలని. కుక్కునూరు ,వేరుపాడు మండలాల్లో వెబ్ లాండ్ ఓపెన్ చేయించి చనిపోయిన పట్టాదారుల స్థానంలో వారి వారసులకు పట్టాలు ఇచ్చి అన్ని రకాల సబ్సిడీలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు లంకపల్లి శివ, సోంద దుర్గయ్య, తెల్ల లక్ష్మయ్య, సొంది చిరంజీవి ,ఉషక వెంకటేష్, కుంజా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలి: పి వై ఎల్, పిడిఎస్‌యు

ప్రజాభూమి,బుట్టాయగూడెం




.ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలని, ఐటీడీఏ పరిధిలో ప్రత్యేక డిఎస్సీను విడుదల చేయాలని ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యు) డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆయా సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని దండిపూడిలో ఆదివాసి గిరిజన ప్రజానీకంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ నాయకుడు టి. బాబురావు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ. భూషణం మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పాదయాత్ర సాక్షిగా బాబు వస్తే జాబు వస్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి, చట్టం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చి ఏడాది పూర్తవుతున్నప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఆదివాసులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్లో ఉన్న గిరిజన శాసనసభ్యులు గిరిజనులకు అన్యాయం జరుగుతున్న నోరు మెదపటం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రికి మరియు ఉప ముఖ్యమంత్రికి విద్యా శాఖ మంత్రికి భజనపరులుగా మారారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఐటిడిఏ పరిధిలో ఉన్న అన్ని రకాల బ్యాక్లాగ్ పోస్టులను అర్హులైన వారికి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే గిరిజన సలహా మండలిని ఏర్పాటు చేయాలని, గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, గత ప్రభుత్వ హయాంలో సుప్రీంకోర్టు రద్దుచేసిన జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలని,ఏజెన్సీ ప్రాంతం ఐ టి డి ఏ పరిధిలో ఉపాధ్యాయ పోస్టులకు ప్రత్యేక డిఎస్సి ని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రజలు కలుము రామన్న, కొరస వెంకటేష్,బొందల శ్రీను, మిర్తివాడ వెంకటేష్, మామిడి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి ఉత్సవాలు


ప్రజాభూమి,బుట్టాయగూడెం.



వాడ వాడల హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం బుట్టాయిగూడెంలో శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమత్ జయంతి మహెూత్సవాలను ప్రారంభించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు నిర్వహించారు. వివిధ భజన బృందములచే నిరంతరంగా 24 గంటలు పాటు కొనసాగే భగవన్నామ సంకీర్తన ఏకాహం ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ హనుమాన్ జయంతోత్సవాలను ఐదు రోజులపాటు నిర్వహించను న్న ట్లు చెప్పారు. ఈనెల 29వ తేదీ గురువారం అన్న సమారాధనతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. స్థానిక కోదండ రామాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా మహిళా భక్తులు 108 సార్లు హనుమాన్ చాలీసా పఠనం కొనసాగించారు. ముప్పినవారి గూడెం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద అక్కడ అన్న సమారాధన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దాసాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



శ్రీ దాసాంజనేయ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా వర్ధిల్లాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. హనుమజ్జయంతి పర్వదిన వేడుకల్లో భాగంగా ఏలూరులోని పాండురంగా థియేటర్ సెంటర్లో వేంచేసియున్న శ్రీ దాసాంజనేయ స్వామివారి ఆలయంలో ఎమ్మెల్యే చంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆత్మీయ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చంటి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హనుమజ్జయంతి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు రెల్ల రామకృష్ణ, డి. శ్రీను, పి. ప్రసాద్, కె. గోపి, ఎమ్. శ్రీను, ఎమ్ కరకారావు, జి. రాజేష్ పాల్గొన్నారు.

## హై రిస్క్ గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి..మాతా, శిశు మరణాలు అరికట్టాలి..

### మాతా, శిశు మరణాలపై వైద్యాధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



జిల్లాలో మాతా, శిశుమరణాలు సంభవించకుండా కృషిచేయాలని, గత మరణాలను సమగ్రంగా విశ్లేషించి పూర్తిస్థాయిలో మరణాల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. గురవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్యశాఖ జిల్లా అధికారులతో కలిసి జిల్లాలో చోటుచేసుకున్న మాతా, శిశు మరణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏతల్లీ జన్మనిస్తూ మరణించ కూడదు, ఏ బిడ్డా జన్మిస్తూ మరణించకూడదనే లక్ష్యంతో పనిచేయాలన్నారు. అక్టోబరు 2024 నుంచి మార్చి 2025 వరకు చోటుచేసుకున్న 8 మాతృమరణాలు, 7 శిశు మరణాలకు సంబంధించి నివేదికలను పరిశీలించారు. వీటిపై ప్రత్యేకంగా చర్చించి కారణాలను వెలికితీయాలని ఆదేశించారు. తిరిగి ఆమరణాలు సంబవించకుండా చర్యలు చేపట్టాలన్నారు. మహిళ గర్భందాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యేవరకు ప్రతి ఆశా, ఆరోగ్యకార్యకర్త, హెల్త్ సూపర్ వైజర్ నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ఆరోగ్య వివరాలు సేకరించాలన్నారు. అలాగే ఐసిడిఎస్ సిబ్బంది పౌష్టికాహారం అందిస్తూ రక్తహీనత లేకుండా చూచుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా నమోదైన గర్భిణులకు ముఖ్యంగా హై రిస్క్ గర్భిణీలకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని, రక్తహీనతతో బాధపడే వారిపై ప్రత్యేక దృష్టి సారించలన్నారు. హై రిస్క్ కేసులను సమీపంలోని మంచి సిహెచ్ సి లేదా ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసి మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. బరువు ఎక్కువవున్న(ఓబిసిటి) గర్భిణీల విషయంలో బరువు తగ్గేలా అవగాహన పరచాలన్నారు. ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రివెంటబుల్ మరణాలు సంభవించిన సందర్భాల్లో సీనియర్ వైద్యాధికారులతో విచారణచేసి కేసు స్టడీ చేయాలన్నారు. గర్భిణీలు ఇంటివద్ద మరణంచిన సమయంలో ఆవిషయంపై సమగ్ర విచారణ చేయాలన్నారు. బాల్యవివాహాలు మూలంగా మాతృ మరణాలు సంభవించే అవకాశం ఉన్నందున ఇటువంటి విషయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. జిల్లాలో నూరు శాతం ఇమ్యూనేజేషన్ కార్యక్రమం జరగాలన్నారు.సమావేశంలో డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ కుమార్, డిఎంహెచ్ఓ డా. ఆర్. మాలిని, ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా. రాజీవ్, డిఐవో డా. నాగేశ్వరరావు, పలు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, పలువురు మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన హనుమాన్ జయంతి వేడుకలు

ప్రజాభూమి, కామవరపుకోట



గ్రామ గ్రామాన హనుమంతు జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు.కామవరపుకోట మండల వ్యాప్తంగా ఉన్న ఆంజనేయ స్వామి వారి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పాతూరు లోని ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, 108 హనుమాన్ చాలీసా, అభిషేకములు నిర్వహించారు. వడ్లపల్లి, తడికలపూడి లలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తాడిచర్ల 25 అడుగుల భారీ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆయా కమిటీల వారు తీర్థ ప్రసాదములు అందించారు.

## వేలేరుపాడు లో ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు



ప్రజా భూమి, వేలేరుపాడు

వేలేరుపాడు మండలంలోని ఎర్రబోరు, రుద్రంకోట, భూదేవి పేట తదితర గ్రామాలలో అను ముజ్జయంతి మహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు హనుమాన్ విగ్రహాలకు అభిషేకాలు, కుంకు మార్చనలు, ఆకు పూజలు, సింధూర పూజలు శాస్త్రవేత్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల భక్తజనులు అంతా విరివిగా పాల్గొని పునీతులయ్యారు. అనంతరం ఆలయ కమిటీలు ఏర్పాటుచేసిన అన్నసంతర్పణలో పాల్గొన్నారు.

## శ్రీ అభయ వీరాంజనేయఆలయంలోహనుమ జయంతి ఉత్సవం..!

ప్రజా భూమి, చంద్రగిరి:

చంద్రగిరి పట్టణంలోని రాయల వారి కోటగ్రామంలో క్రీ శ.997సంవత్సరంలో స్థాపించబడి (దాదాపు1028) సం"పూర్వం వెలసి యున్న శ్రీ అభయవీరాంజనేయ స్వామి దేవాలయము నందు శ్రీహనుమజ్జయంతిఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలలో భాగంగా గురువారము ఉదయాత్పూర్వం 2-00గం"లకు స్వామివారికిపంచామృతాభిషేకం నిర్వహించి,అలంకరణగావించి,తదుపరి 4-00 గం" లకు శ్రీరామ తారక మూల మంత్ర హెూమం, హనుమాన్ సహస్ర నామావళి, నైవేద్యం, సహస్ర హారతులుఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు.మధ్యాహ్నం12-00 గం" లకు అన్న ప్రసాదం వితరణచేశారు.సాయంత్రం 6 గం"లకు ఏకాదశ ముఖిహనుమాన్ అలంకరణ,సహస్ర పూజ,ఊంజల సేవ,సహస్ర దీపాహారతులు ఇచ్చారు. హనుమజ్జమంతి సందర్భంగాఆలయంలోహనుమాన్ఆలయ భక్త బృందంఉదయం 6-00 గం" లనుండి రాత్రి వరకు లడ్డు ప్రసాద వితరణచేశారు.





## రేషన్ డోర్ డెలివరీ రద్దు చేసిన కూటమి ప్రభుత్వానికి డీలర్లు కృతజ్ఞతలు

### ఎమ్మెల్యే సత్య ప్రభను కలిసి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని డీలర్లు కృతజ్ఞతలు



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

రేషన్ డోర్ డెలివరీ రద్దు చేసిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపేందుకు ప్రత్తిపాడు మండలం డీలర్లు ఎమ్మెల్యే సత్య ప్రభ ను కలిసి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారురేషన్ డోర్ డెలివరీ వ్యానులను రద్దుచేసి రేషన్ డిపోలకు రేషన్ సరుకులు అమ్మే అవకాశం కల్పించినందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వమునకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతిపాడు మండలంలోని రేషన్ డీలర్లు అందరూ ఎమ్మెల్యే సత్య ప్రభను కలిసారు.ప్రతిపాడు మండలం పెద్ద శంకర్లపూడి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఇంటింటికి రేషన్ సరఫరా చేసే వాహనాలను రద్దు చేయడం ద్వారా వారికి ఉపాధి కల్పించిన కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవారికి రేషన్ సేవలు సక్రమంగా అందేలా సహకరించాలని డీలర్లను కోరారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల అధ్యక్షులు మరియు యూనియన్ సభ్యులతోపాటు మండలంలో వివిధ గ్రామాల చెందిన రేషన్ డీలర్లు అందరూ పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా మహానాడుకు జగ్గంపేట నియోజకవర్గం నుండి 1200 మంది తరలి వెళ్లిన టిడిపి నేతలు



ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ గోదావరి కళాక్షేత్రంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అధ్యక్షతన నిర్వహించిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ మహానాడుకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నాలుగు మండలాల నుంచి 1200 మంది తరలి వెళ్లారు. మహానాడు వేదికగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టి కార్యకర్తలను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రత్యేక పథకాన్ని తీసుకురావాలని తీర్మానించారు. జగ్గంపేట నియోజకవర్గం ఎస్వీఎస్ అప్పలరాజు విద్యా, వైద్యం, పారిశ్రామిక అభివృద్ధిపై తీర్మానం ప్రవేశపెట్టగా గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు ఇరిగేషన్ పై తీర్మానం ప్రవేశపెట్టగా వీటిని జిల్లా మహానాడు లో ఆమోదించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం నుండి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల టిడిపి అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచ్ లు, తాజా మాజీ ఎంపీటీసీలు, మహిళా శక్తి కమిటీ, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

## అంగరంగ వైభవంగా హనుమాన్ శోభ యాత్ర

### దారి పొడవునా కోలాటం, చెక్కభజన, డీజేలు

### శోభ యాత్రలో కలశాలతో మహిళలుభక్తులకు అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి, పులివెందుల



హనుమాన్ జయంతి సందర్భంగా పులివెందుల పట్టణంలో హనుమాన్ శోభ యాత్ర వైభవంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం హిందు ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన శోభ యాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు.దారి పొడవు నా భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున కాషాయం జెండాలను పట్టుకుని నుదిటిన తిలకం దిద్దుకుని జై శ్రీరాం, జై హనుమాన్ నినాదాలతో హోరెత్తించా రు. సాయంత్రం హిందు భక్తులందరూ కలిసి స్థానిక కొత్త బస్టాండు సమీపంలోని పీడబ్ల్యుడి ఆంజనే యస్వామి ఆలయం వద్ద నుండి ఆంజనేయస్వామి విగ్రహాన్ని ట్రాక్టర్లో ఉంచి శోభ యాత్ర నిర్వహించా రు. ఈ శోభయాత్ర ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న పీడబ్ల్యుబీ కాలనీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుండి గాంధీ సర్కిల్, కచేరి రోడ్డు, మెయిన్బజార్, పూలంగళ్ల సర్కిల్ మీదుగా కొత్త ఆర్టీసీ బస్టాండు వరకు బైకు ర్యాలీ, డీజే సౌండ్లతో శ్రీరాముడు, హనుమంతుని భక్తి పాటలతో చిందులేసుకుంటూ ముందుకు సాగుతూ భక్తిని చాటుకున్నారు. ఈ ర్యాలీలో వైఎస్సార్సీపీ నాయకులు, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, హాలు గంగాధరరెడ్డి, పార్నపల్లె కిశోర్, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి. చంద్రమౌళి, తదితరులతోపాటు కూటమి నాయకులు, వంగల శశిభూషణ్ రెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, అక్కులు గారి విజయకుమార్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు,మహిళా సంఘాలు, హించు, సంఘాలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు

### ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్నదానం

### శాశ్వత అన్నదాత బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నుండి కదిరి రోడ్డు మార్గంలో కంకర మిషన్ వద్ద కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ వ్యవస్థాపకులు షరీఫ్ భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామి వారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. ఈ పూజ కార్యక్రమాలకు షరీఫ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి సతీమణి లత రెడ్డి, ప్రతి సంవత్సరం అన్నదాతగా నిలిచిన బివిఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత సుబ్బారెడ్డిలు హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సు లు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ వ్యవ స్థాపకులు మాట్లాడుతూ శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల సహకారాలతో వార్షికోత్సవం హనుమత్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని, వాటిలో భాగంగా ప్రతి ఏటా శాశ్వత అన్నదాతగా బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి స్వామివారి ప్రతి కార్యక్రమాలకు అన్నదాతగా నిర్వహించడం జరుగుతుందన్నారు. బివి సుబ్బారె డ్డి చేతుల మీదుగా ఉత్సవ మూర్తిని ఆలయ ప్రాంగణంలో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించా రు.రానున్న కాలంలో భక్తుల సహాయ సహకారా లతో ఆలయ ప్రాంగణ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంట లకు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులను పంపిణీ చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా

### నలుగురికి నాలుగు లక్షల 74వేల 410 రూపాయలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు





ప్రత్తిపాడు నియోజవర్గానికి చెందిన అర్హులైన నలుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ( సి ఎం ఆర్ ఎఫ్ ) ద్వారా 4,74,410 రూపాయలు విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే సత్య ప్రభ తన చేతుల మీదుగా అందజేశారు..ప్రత్తిపాడు టిడిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముగ్గురు లబ్ధిదారులకు, మరో లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు ఈ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు.. తీవ్రమైన అనారోగ్యానికి గురై వైద్య సేవలు అవసరమైన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికసహాయం చేసి ఆదుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే సత్యప్రభ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.. ఇప్పటికే నియోజవర్గంలో దాదాపు 60 మందికి పైగా లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం జరిగిందని, భవిష్యత్తులో మరింత మందిని ఆదుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే సత్య ప్రభ అన్నారు.

## సిరిపురం లో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా






ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు అచ్చే వీరబాబు అచ్చే గోవింద్ సంయుక్త ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి వారి నిర్వహణలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని నియోజక వర్గ శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ రాజా ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు జనసేన జిల్లా కార్యదర్శి పెంటకోట మోహన్ జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి దాసం శేషరావు జనసేన మండల ఉపాధ్యక్షులు మండల పలివెల వెంకటేష్ జనసేన జనరల్ సెక్రటరీ గంగిరెడ్ల మణికంఠ జనసేన నాయకులు గల్లా కొండలరావు, అధికార్ ఆకేటి సుధాకర్, సాగి వెంకటరమణ, పెట్రమ్ శివరామకృష్ణ సింగలూరి నాని బాబు సూర్నీడు వెంకటరమణ శ్రీను , లోకేష్ , రాజారావు , ఆకుల నాని ,జనసైనికులు గోగుల అఖిల్, మదినే ఉమా ప్రసాద్, భేరి గణేష్, దూది అనిల్, చిత్ర శ్రీను, దనేకుల సాయి, బోడపూడి నూకరాజు, అప్పన రమేష్, టీడీపీ నాయకులు ధనేకుల వీర భద్రం , సంఘన ప్రభుజీ, ధనేకుల అదృష్ట దీపుడు, ధనేకుల రామకృష్ణ వొనుం మంగ, బచ్చల నాగశివ, చిలకమర్తి ఆదినారాయణ, భేరి సూర్య ప్రభాకర్, అత్తి వీరభద్ర రావు, స్కూల్ చైర్మన్ చిలకమర్తి నారాయణస్వామి, తిబిరిశెట్టి గణేష్ , బీజేపీ నాయకులు సాగి బంగారాజు జర్నలిస్ట్ మానూరి గంగరాజు అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మినీ మహానాడుకు ప్రత్తిపాడు నియోజకవర్గము నుండి భారీ స్థాయిలో తరలి వెళ్ళిన టిడిపి శ్రేణులు

### ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

కాకినాడ లో జిల్లా వేదికగా నిర్వహిస్తున్న మహానాడు నకు శాసనసభ్యురాలు వరపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గము నుండి టిడిపి శ్రేణులు కార్లలో ర్యాలీగా తరలి వెళ్లి పాల్గొన్నారు.ప్రతిపాడు నియోజకవర్గ చెందిన 300 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ జిల్లా మహానాడులో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ మహానాడు అనేది తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల పండుగని, ఈ పండుగలో ప్రజా సమస్యలు అభివృద్ధి , ప్రజల సంక్షేమం, పార్టీ ప్రారంభం నుండి నేటి వరకు ఎదుర్కొన్న సమస్యలు, సాధించిన విజయాలు, పార్టీ కోసం కార్యకర్తలు చేసిన త్యాగాలు, పార్టీ కోసం శ్రమించిన నేతల కష్టాలు అన్నీ కూడా ప్రస్తావనకు వస్తాయని అన్నారు.జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో ఉన్న ప్రజా సమస్యలపై తీర్మానాలు చేసి రాష్ట్ర మహానాడుకు పంపించడం జరుగుతుందన్నారు.. అలాగే ప్రతిపాడు నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలపై కూడా తీర్మానాలు చేసి పంపడం జరిగిందని అన్నారు.. అప్పన పాలెం వంతెన, రౌతులపూడి మండలంలో ధ్వంసమైన చెక్ డ్యామ్స్, నియోజవర్గంలో అవసరమైన డిగ్రీ కళాశాల, ఐటిఐ కళాశాల, పాలిటెక్నిక్ కాలేజీల నిర్మాణం మరియు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ తీర్మానాలు చేసి రాష్ట్ర మహానాడుకు ఈ వేడుక ద్వారా పంపించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.




## గండి క్షేత్రంలో ఘనంగా ముగిసిన హనుమజ్జయంతి ఉత్సవాలు

ప్రజాభూమి, చక్రాయపేట



రాయలసీమ జిల్లాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కడప జిల్లాలోని చక్రాయపేట మండలంలోని గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా ముగిశాయని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు.ఆలయంలో మూలవర్లు శ్రీ వీరాంజనేయ స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వాములు నేతృత్వంలోపంచామృతాభిషేకం, వడమాల పూజ, ఆకుపూజ, కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కర్ణాటక నుంచి తెప్పించిన ప్రత్యేక గజమాలలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారని తెలిపారు. స్వామి వారి దర్శనార్థం ఉదయం నుండే భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు దాతల సహకారంతో 3000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలు 4 రోజుల పాటు తిరుమలకు చెందిన పాంచారాత్రాగమ పండితులు బీవీ రామానుజాచార్యులతో కలిసి వేద మంత్రోచ్చారణతో అత్యంత వైభవంగా నిర్వహించామని తెలిపారు. స్వామివారికి త్రికాల ఆరాధన,పంచసూక్త హోమం, మన్యుసూక్త హోమం,ఆంజనేయ స్వామి మూల మంత్ర హోమం, సుదర్శన హోమం, మహాపూర్ణాహుతి,సోమకుంభ ఉద్వాసన,సోమకుంభ ప్రోక్షణ, మహా స్వప్న తిరుమంజనం,గోష్ఠి, మహా మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ,మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి,వేద పారాయణదార్ రామమోహన్ శర్మ,అర్చక ముఖ్య అర్చకులు రాధాగోపాలాచార్యులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉత్సవాలు నిర్వహించుకుందాం

### -వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో జెసి అభిషేక్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా వచ్చే వినాయక ఉత్సవాలను జరుపుకుందామని వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులకు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారు. రానున్న వినాయక పండుగను పురస్కరించుకుని గురువారం తహసిల్దార్ కార్యాలయంలో వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సత్యసాయి జిల్లాలోని హిందూపురం పట్టణంలో వినాయక ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతాయన్నారు. అయితే విగ్రహాలు ఏర్పాటు చేయడంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వినాయక విగ్రహాల ఎత్తును 20 అడుగులకు మించి ఉండకుండా చూసుకోవాలన్నారు. ఎత్తు ఎక్కువగా ఏర్పాటు చేయడం వల్ల నిమజ్జన సమయంలో ఇబ్బందులు ఎదురు కావడంతో ఈ సూచనలను చేస్తున్నామన్నారు. విగ్రహాలను మట్టితోనే తయారు చేయించాలని కోరారు. నిమజ్జన సమయంలో లక్షలాది రూపాయలు వెచ్చించి డీజేలు ఏర్పాటు చేయకుండా భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కళాకారులను తీసుకొచ్చి భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేయడం వల్ల అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. దీంతోపాటు అందరూ స్నేహపూర్వకంగా కలిసిమెలిసి వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తహసిల్దార్ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, డి.ఎస్.పి మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, ఆంజనేయులు, జనార్ధన్, ఇతర అధికారులతో పాటు వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు విద్యాసాగర్, జీపీకే రాము, ఆదర్శ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లిలో రథశాల నిర్మాణానికి అచ్చెన్నాయుడు శంకుస్థాపన

ప్రజాభూమి అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లా వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి రథశాల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ జిల్లా ఇన్ చార్జీ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు గురువారం శంకుస్థాపన చేసారు. మంత్రికి ముందుగా ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. మంత్రి స్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనంతో పాటుతీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏడు శనివారాల దేవుడుగా భక్తులకోర్కెలు తీర్చే వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారు ఈ ప్రాంతంలో ప్రసిద్ధం పొందారన్నారు. స్వామివారి రథశాల నిర్మాణం 38 లక్షల రూపాయల నిధులతో చేపట్టడం జరుగుతుందన్నారు. మంత్రి వెంట ఎమ్మెల్యే లు బండారు సత్యానందరావు పార్టీ నాయకులు ఆర్డీ ఓ శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపు లు వద్ద ప్రధాని మోడీ ఫోటో ఏర్పాటు చేయాలి.

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం

ప్రజా భూమి కొత్తపేట



వచ్చే జూన్ నెల ఒకటి నుండి ప్రతి రేషన్ షాప్ వద్ద బియ్యం సరఫరా చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం పై పాలూరి హర్షం వ్యక్తం చేశారు. పేదల కిచ్చే బియ్యం రేషన్ డిపోల వద్దదేశ ప్రధాని నరేంద్రమోదీ ఫోటో తప్పక ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కరోనా కష్ట కాలం నుండి పూర్తి ఉచితంగా దేశ వ్యాప్తంగా తెల్లరేషన్ కార్డు కలిగి నిరుపేదలు మధ్యతరగతి,కుటుంబాలకు అర్హులందరికీ తలకొక్కంటికి 5 కేజీల వంతున బియ్యం ఇస్తున్నారని పేర్కొన్నారు . ఈ రేషన్ బియ్యం గత వైసీపీ ప్రభుత్వంలో పక్కదారి పట్టాయని ఆరోపించారు. వాటిని నివారించడానికి ఈకెవైసి అప్ డేట్ చేసి బియ్యాన్ని అర్హులైన వారికె అందజేసేలా చర్యలు తీసుకొంటుందన్నారు.ఇప్పటివరకు అప్ డేట్ చేయించుకోలేనివారు వివరాల ప్రకారం రేషన్ డీలర్ వద్ద, వాహనం వద్ద ఈపాస్ యంత్రంలో వేలిముద్రవేసి కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులకు,65 ఏళ్లు దాటిన వారికి డోర్ డెలివరీ ఉంటుందని పాలూరి సత్యానందం తెలిపారు.

## సమర్థుడైన కార్యసాధకుడు ఆంజనేయుడు

### రాజమహేంద్రం, నిడదవోలు సహా పలు ప్రాంతాల్లో హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం/ నిడదవోలు



రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి కందుల దుర్గేష్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కడియం మండలం కడియం, బుర్రిలంకలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నిడదవోలు నియోజకవర్గంలోని కానూరు, కానూరు అగ్రహారం, పెరవలి, ఖండవల్లి, ఉండ్రాజవరం తదితర ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య వేదాశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో యువజన సంఘాలు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ శ్రీ రాముడి బంటు అయిన ఆంజనేయస్వామి సమర్థుడైన కార్యసాధకుడు అని తెలిపారు. విఘ్నాలను ఎలా ఎదుర్కోవాలో, కష్ట సమయాల్లో ధైర్యంగా ఉంటూ విజయవంతంగా ఎలా అధిగమించాలో ఆంజనేయస్వామి చరిత్రను తెలుసుకుంటే బోధపడుతుందన్నారు. భక్తి, బలం, సేవకు చిహ్నమైన ఆంజనేయుడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రజలకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు మంత్రి దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంజనేయుని కృపతో ప్రతి ఒక్కరికీ విజయం, ధైర్యం చేకూరాలని ప్రార్థించారు. భక్తి, ధైర్యం, సేవా తత్త్వం కలిగిన హనుమంతుడి తత్త్వం మన జీవన విధానంగా మారాలని సూచించారు. ఆపదలలో ఆవిర్భవించి భక్తులకు అండగా నిలిచే ఆంజనేయస్వామిని స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

## వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి రథశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే సత్యానందరావు

ప్రజా భూమి ఆత్రేయపురం




ఏడు శనివారాల దేవుడిగా భక్తుల కోర్కెలు తీరుస్తున్న ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి రథానికి 38 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న రథశాలకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరియు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,ఆర్డీఓ శ్రీకర్ లు శంకుస్థాపన చేశారు.ముందుగా స్వామి వారిని దర్శించుకున్న అచ్చెన్నాయుడు,సత్యానందరావు లు తీర్థ ప్రసాదాలు స్వీకరించి, వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు.

## కేశవరం జెడ్ మేడపాడు ల్లో.....రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం...స్థల సేకరణ కు ఏర్పాట్లు...

### త్వరలో పనులు ప్రారంభం...ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి మండపేట

ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లు గా ఎదురుచూస్తున్న కేశవరం, జెడ్ మేడపాడు ల్లో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు వెల్లడించారు. మండపేట టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2017 లో ఈ బ్రిడ్జి లు నిర్మాణం కోసం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆమోదం తెలిపి దీనికి సంబంధించి అనుమతులు ఇచ్చారన్నారు. ఈ క్రమం లో అప్పట్లో కేంద్ర ప్రభుత్వం 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం మరో 50 శాతం నిధులు తో నిర్మాణం చేపట్టాలని ఉత్తర్వులు ఇచ్చారన్నారు. అనంతరం వైసిపి ప్రభుత్వం దీన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. 50 శాతం ఇచ్చేందుకు నిరాకరించడం తో పనులు కాగితాల కే పరిమితం అయ్యాయని చెప్పారు. కూటమి అధికారంలోకి రాగానే ఎంపి జి ఏం సి హరీష్ మధుర్ చొరవ తో ఢిల్లీ స్థాయి లో ఆర్వోబి కోసం కృషి చేశారని చెప్పారు. దీంతో స్థలం రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే అర్వోబి లు రైల్వే శాఖ సొంత నిధులు తో నిర్మిస్తుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి కేసవరం లో 6.53 ఎకరాలు, జెడ్ మేడపాడు లో 5.38ఎకరాలు స్థలం సేకరించాలని పేర్కొన్నారు. దీనికి సంబందించి భూ సేకరణ ప్రక్రియ రెవెన్యూ అధికారులు చేపట్టినట్లు వెల్లడించారు. త్వరలో ఈ నిర్మాణం పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. మండపేట తో బాటు మరికొన్ని నియోజకవర్గాల ప్రజలకు ఈ బ్రిడ్జి ల వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ఆయన అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపి హరీష్ మధుర్ లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ సమవేశం లో టిడిపి సీనియర్ నాయకులు ఉంగరాల రాంబాబు, జొన్నపల్లి సూర్యారావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్ (దొరబాబు) తదితరులు పాల్గొన్నారు.



## అందరి ఆకలి తీర్చే అక్షయ పాత్రగా అన్న క్యాంటెన్లు: జిల్లా ఇన్చార్జి మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాభూమి అమలాపురం





పేద ధనిక తేడా లేకుండా అందరి ఆకలి తీర్చే అక్ష య పాత్రగా అన్న క్యాం టీన్లు పని చేస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ సహకార పశుసంవర్ధనం మార్కెటింగ్ మత్స్యశాఖల మంత్రి వర్యులు మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు అన్నా రు. గురువారం అమలాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన 202 వ అన్నా క్యాంటీన్ ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానాన్ని మహా భాగ్యంగా భావించా లన్నారు కేవలం రూ 5 లకే ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి భోజనాలు ఏర్పాటు చేయడం ఆషామాషీ కాదని నాణ్యమైన భోజనం పరిశుభ్రమైన వాతావరణం లో పెట్టే విధంగా రాష్ట్ర ముఖ్య మంత్రి 15 రోజులకు ఒకసారి ఆర్టిజిఎస్, ఐ వి విఆర్ఎస్ ల ద్వారా లబ్ధిదారుల అభి ప్రాయాలను సేకరించడం జరుగుతుం దని తద్వారా 98% పనితీరు బాగుందని ప్రజాభిప్రా యం వెల్లడైం దన్నారు ఇప్పటి వరకు పట్టణ ప్రాంతాలకే పరి మితమైన అన్న క్యాం టీన్లు ప్రతి నియోజక వర్గంలో ఉండాలని సంకల్పించి మరో 70 అన్నా క్యాంటీన్లకు టెండ ర్లు పిలవడం జరిగిందని తెలిపారు. ఇకపై 175 నియోజకవర్గాలలో అ న్నా క్యాంటీన్లు నడు స్తాయన్నారు. వీటి నిర్వహణకై కమిటీని ఏర్పాటు చేసి సొసైటీని నియమించామన్నారు స్థానికం గా పురప్రజలు తమ తమ పుట్టినరోజు సంద ర్భంగా అన్న క్యాంటీన్ లో ఆరోజు భోజన ఖర్చును విరాళంగా అందించవచ్చునని సూచించారు. అదేవి ధంగా దాతలు ముందుకు వచ్చి ఒక నెల ఖర్చును కూడా అందించి దాతృత్వాన్ని చాటుకోవా లన్నారు జిల్లా కేంద్రం అమలాపురంలో ప్రతిష్టాత్మ కంగా ప్రవేశ పెట్టిన అన్న క్యాంటీన్ నిరుపేదల ఆకలి తీర్చడంలో కీలకంగా మారుతున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, పొట్టకూటి కోసం పల్లెలనుంచి, పట్టణాలకు వచ్చే రోజు వారీ కూలీలు. ఉదయం నుంచి రాత్రి వరకు కష్టపడే ఆటో డ్రైవర్లు, ప్రైవేటు ఉద్యోగులు. ఇతరులకు అన్న క్యాం టీన్లే ఆకలి తీరుస్తు న్నాయన్నారు అల్పాహారమైనా, భోజన మైనా రూ.5 కే అందిస్తుందని రోడ్డు పక్క టీ తాగాలన్నా కనీసం రూ 10 లు వసూలు చేస్తున్నారని అన్న క్యాంటీన్లలో ఉదయం అల్పాహారమైనా మధ్యా హ్నం, రాత్రికి భోజనమైనా ఆహారం ఇంత తక్కువకు ఎక్కడ లభించ దన్నారు నిరాశ్రయులు, పూటగడవని నిరుపేదలు మాత్రమే కాదు మధ్య తరగతి వారు అన్న క్యాంటీన్లకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారని గ్రామాల నుంచి వైద్య పరీక్షలు, చికిత్సల నిమిత్తం అసుపత్రులకు వచ్చే వారు వాటినే ఆశ్రయిస్తున్నార న్నారు. హెూటళ్ల కు వెళ్లే ఆర్థిక స్తోమత లేని వారు అన్నా క్యాంటీ న్లో రూ.5, చాలక పోతే మరో రూ 5 ఇచ్చి మరో టోకెన్ తీసుకొని సంతృప్తిగా ఆకలిని తీర్చుకుం టున్నారన్నారు ఒక్కసారైనా అన్న క్యాంటీన్లో తిందాం అనే ఆసక్తితో ఆటో డ్రైవర్లు, కూరగా యలు, పండ్ల వ్యాపా రులు, ఇతర చిరు వ్యాపారులు. తాపీ కార్మి కులు, కార్పెంటర్లు, ప్లంబర్లు, పెయింటర్లు, నిరుద్యోగులు, వలస కూలీలకు క్యాంటీన్లు ఆసరాగా మారి ఆదరాభి మానాలను చూరగొంటున్నాయన్నారు వందలాది మంది విద్యార్థులు. గదులు అద్దెకు తీసుకుని ఉంటున్న. వారంతా అన్న క్యాంటీన్లనే ఆశ్రయిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో అమలాపిరం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు ప్రభుత్వ విప్, ముమ్మిడి వరం శాసన సభ్యులు దాట్ల సుబ్బ రాజు అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మె ల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కొత్తపేట శాసనస భ్యులు బండారు సత్యానందరావు అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ టి నిశాంతి ఆర్డిఓ కె మాధవి, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, మెట్ల రమణబాబు మున్సిపల్ కమిషనర్ కె వి వి ఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పని భారాన్ని తగ్గించేందుకు తొమ్మిదిరకాలపాఠశాలలు: జిల్లాకలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



ఉపాధ్యా యుల పని భారాన్ని త గ్గించేందుకు ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాల లను ప్రవేశపెట్టిందని ఆ దిశగా జూన్ 12 నాటికి పాఠశాలలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా మండల విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరానికి జూన్ 12 కి పాఠశాలల్లో మరమ్మ త్తు పనులు పూర్తిచేసి తరగతి గదులను, పాఠ్య పుస్తకాలను సిద్ధం చే యాలని ఆదేశించారు. జిల్లాలో వచ్చే విద్య సంవత్సరం నుంచి తొమ్మిది రకాల పాఠశాలల తో పాటుగా క్లస్టర్ అకాడమిక్ టీచర్ విధానాన్ని ప్రభుత్వం తీసుకుని వచ్చిందన్నా రు. నూతన విద్యా విధానం విద్యాహక్కు చట్ట ప్రకారం ఆదర్శ ప్రైమరీ పాఠశాలలో ప్రతి తరగతికి ఒక గది ఉం డేలా చర్యలు తీసు కోవాలన్నారు. పాఠశాలల అభివృద్ధి కొరకు మనబ డి – మన భవిష్యత్తు కింద పాఠశాల విద్యా కమిటీల కు మంజూరైన నిధులలో మిగిలిన నిధులు వివరా లను రెండు రోజులలో సమర్పించాలని ఎంఈఓ లను ఆదేశించారు. ప్రధానమంత్రి శ్రీ పథకం కింద మంజూరైన మొదటి దశ పనులను ఈనెల 25 నాటికి, రెండవ దశ పనులను జూన్ 5 నాటికి పూర్తి చేయాలని ఆదేశిం చారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు సరఫరా కి సంబం ధించి ఇప్పటివరకు బెల్టులు ఆక్స్ఫర్డ్ నిఘం టువులు 80 శాతం పాఠ్యపుస్తకాలు సరఫరా కాబడ్డాయని మిగిలిన మెటీరియల్ జూన్ 5 నాటికి ప్రభుత్వం నుండి రానిపక్షంలో తన దృష్టికి తెస్తే పంపిణీకి చర్యలు గైకొంటామన్నారు. తరగ తి గదులు నిర్మాణంలో స్థల సమస్యను అధిగ మించేందుకు బహుళ అంతస్తుల భవనాలను నిర్మించాలన్నారు. పాఠ శాలల సివిల్ పనుల మరమ్మత్తులకు అవస రమైన ఇసుకను జిల్లా భూగర్భ గనుల శాఖ ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని. అదేవి ధంగా ఒక్కొక్క పాఠశా లకు సిమెంటును 20 బస్తాలు లోపు అధికా రులు కొనుగోలు చేసేం దుకు అనుమతిని మంజూరు చేయడం జరుగుతుందన్నారు శా టిలైట్ ఫౌండేషన్ పాఠ శాలలో పూర్వ ప్రాథ మిక విద్య ను ఎల్కేజీ యూకేజీ ఒకటి రెండు తరగతులకు అంగన్వాడీ కేంద్రాలు ద్వారా నిర్వహి స్తారని, ఫౌండేషన్ పాఠశాలను ప్రీ ఫై మరి ఒకటి రెండు, ఒకటి రెండు ఫౌండేషన్ తరగ తులు నిర్వహిస్తారని తెలిపారు ప్రీ పై మరి ఒకటి రెండు తరగతులు ఒకటి నుండి ఐదు తర గతులు ఉండే వాటిని బేసిక్ ప్రాథమిక పాఠ శాలలు అంటారన్నారు ప్రీపై మరి ఒకటి రెండు మరియు ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు నిర్వహించే ఆదర్శ ప్రాథ మిక పాఠశాలలో ప్రతి 30 మందికి ఒక టీచర్ ఉంటా రన్నారు. ప్రీ ప్రైమరీ ఒకటి రెండు తరగతులు మరియు ఒకటి నుండి 8 వరకు తరగతులు ఉండే వాటిని ప్రాథమికోన్నత పాఠశాలలు అంటార న్నారు. 6 నుండి 10 తరగతి వరకు ఉన్నత పాఠశాలలుగా నిర్వహి స్తారని,1 నుండి 10 తరగతులు ఇంటర్ బేసిక్ ఆదర్శ ప్రాథమిక పాఠ శాలలతోకూడిన ఉన్నత పాఠశాలలు గా నిర్వ హిస్తారన్నారు. 6 నుండి 12 వరకు తరగతులు ఉండే పాఠశాలను హైస్కూల్ ప్లస్ గా నిర్వహిస్తారన్నారు,(1 నుండి 12తరగతులు) 1 నుండి 10 వరకు ఉన్నత పాఠశాలు ఏర్పాటుచేసి ఇంటర్మీడియట్ను ప్రత్యేకంగా హై స్కూల్ ప్లస్ గా నిర్వ హిస్తారన్నారు ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఆరేళ్ల వరకు వయసు పెంచి, విద్య హక్కు చట్ట ప్రకారం సవరిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో షేక్ సలీం భాష సర్వ శిక్ష సహాయ ప్రోగ్రాం కోఆర్డి నేటర్ జి మమ్మీ సీఎంఓ వివి సుబ్రహ్మణ్యం ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దటమే లక్ష్యం

**జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు ప్రత్యేక యోగా అవగాహన కార్యక్రమాలు**
**మే 29 వ తేదీన సెంట్రల్ జైల్లో రాష్ట్రస్థాయి కార్యక్రమం**
**సీఎం యోగా సాధన ఆదర్శం స్ఫూర్తి**
**తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నెల రోజులపాటు యోగా సాధన కార్యక్రమాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలియజేశారు. గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమం పై సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, అనంతరం పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్, జెసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జూన్ 21న రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది తో రికార్డు స్థాయిలో యోగా చేయించాలనే లక్ష్యం లో భాగంగా నగరంలోని వై జంక్షన్ నుంచి లాలాచెరువు వరకు ప్రతిరోజు ఉదయం 7 నుంచి 8 మధ్య యోగా సాధన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. యోగా పై స్ఫూర్తిదాయకమైన కథనాలను అందించాలని మీడియాకు సూచించారు. యోగాతో అనారోగ్యాన్ని జయించిన వ్యక్తుల వివరాలను, యోగా సాయంతో విజయ తీరాలకు చేరిన వ్యక్తుల కథనాలను ఈ నెలరోజుల పాటు అందించాలని, యోగాంధ్ర ప్రచార కార్యక్రమంలో మీడియా కూడా భాగస్వామ్యం కావాలని సూచించారు. రాజమండ్రి కేంద్ర కారాగారం (సెంట్రల్ జైలు) లో రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అటు పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి చేసే క్రమంలో కడియం, గోపాద క్షేత్రం, వివిధ ఘాట్లలో యోగ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. యోగా ద్వారా చక్కని జీవనశైలి, మానసిక ఉల్లాసం కలగటమే కాక జీవన క్రమశిక్షణ కూడా అలవడుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవనంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. అంతకు ముందు జిల్లా అధికారులతో యోగాంధ్ర కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.


రోజుకు ఒక శాఖ చొప్పున నెలరోజుల పాటు అన్ని శాఖలు యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల్లో యోగా పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. మే 27న యోగా సంఘాలతో, 28న అంగన్వాడి,ఆరోగ్య కార్యకర్తలతో ,మే 29 వ తేదీన సెంట్రల్ జైల్లో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమం మే 30న మెడికల్ ఆఫీసర్స్,వైద్యులతో, మే 31న మాజీ సైనిక ఉద్యోగులతో, జూన్ 1 న కుటుంబాలతో (ఫ్యామిలీ యోగ), జూన్ 2 న ఆటో,లారీ సంఘాలతో, జూన్ 3న మత్స్యకారులతో, జూన్ 4న గిరిజనులతో, జూన్ 5 న ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లతో, జూన్ 6న ఉపాధ్యాయులతో, జూన్ 7 న రెసిడెన్షియల్ అసోసియేషన్ లతో, 8 న సీనియర్ సిటిజెన్లతో, 9 న ఇంజనీరింగ్ విద్యార్థులతో... వరుసగా జూన్ 21 వరకు వివిధ యోగా కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరిచే యోగా వెబ్ సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాలని వారంతా సాధన చేసేలా చూడాలని సూచించారు.

సీఎం యోగా సాధన ఆదర్శం స్ఫూర్తి కలెక్టర్ల కాన్ఫరెన్స్ కు హాజరైన సమయంలో కలెక్టర్లు అలసిపోయినా , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రి సమయంలో కూడా ఉత్సాహంగా పనిచేశారని, సమావేశాల మధ్యలో ఆయన ప్రాణాయామం చేసే వారిని కలెక్టర్ తెలియజేశారు. యోగాను కేవలం ఒక కార్యక్రమంగా కాక మానసిక శారీరక ఆరోగ్యాన్ని కలిగించే సాధనంగా ప్రతి ఒక్కరు గుర్తెరిగి ఆచరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెలరోజుల కార్యక్రమాలలో అధికారులతో , ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల తో ప్రజాప్రతినిధుల్ని భాగస్వామ్యం చేయాలని యోగాంతర కార్యక్రమానికి జిల్లా కోఆర్డినేటర్ గా జాయింట్ కలెక్టర్ వ్యవహరిస్తారన్నారు. డివిజన్లో ఆర్డీవోలు, కోఆర్డినేటర్ గా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, జైళ్ళ ఎస్పీ రాహుల్, డిఆర్ఓ సీతారామమూర్తి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్

ప్రజాభూమి,రామచంద్రపురం.





రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ గా కె.వి.ఆర్.ఆర్ రాజు బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఆయన అమలాపురం పురపాలక సంఘం నుండి బదలీ అయిన ఆయన గురువారం సాయంత్రం రామచంద్రాపురం పురపాలక సంఘం నందు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించియున్నారు. దీంతో ఆయనకు మున్సిపల్ అధికారులు ,సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి శాలువా కప్పి సత్కరించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన నాయుడు గత నెలలో విశాఖపట్నం బదిలీన సంగతి పాఠకులకు విదితమే.

తిరుమల తిరుపతి దేవస్థానములు, ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో

# వైభవంగా జరిగిన హనుమజ్జయంతి

ప్రజాభూమి:బ్రహ్మగారి మఠం




బ్రహ్మంగారి మఠం మండల కేంద్రం లోని బద్వేల్ రోడ్డు లో గల పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమజ్జయంతి 22వ తేది గురువారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పంచామృత అభిషేకం, తమలపాకు పూజ ప్రత్యేక పూజలు జరిగాయి. హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది.హనుమత్ వైభవాన్ని గురించి ప్రసంగించారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల నడుమ భజనలు స్వామివారి గ్రామోత్సవం జరిగింది.ఈ కార్యక్రమం చాపాడు వెంకట సుబ్బారెడ్డి, దేవాలయ నిర్వాహకులు నాగయ్య, ప్రోగ్రమం అసిస్టెంట్, కడప గోపి బాబు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి, నాగిరెడ్డి,పెంచల్ రెడ్డి, రామిరెడ్డి, నాగేశ్వరరావు, రామసుబ్బారెడ్డి శ్రీనివాసులరెడ్డి, భాస్కర్ రెడ్డి, పద్మావతి, ఈశ్వరమ్మ, ఉమ, సరస్వతి, అధిక సంఖ్యలో భక్తులు పొల్లున్నారు. పూజారి సుమంత్ కుమార్ అభిషేహం, ఆకు పూజ నిర్వ హించి అనంతరం తీర్థ ప్రసాదాలు అందచేయడం జరిగింది అని పూజ కార్య నిర్వహకులు తెలిపారు.

# మినీ మహానాడుకు హాజరైన మాజీ ఉపసర్పంచ్ నాగరాజు

రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చామర్తి జగన్మోహన్రాజును కలిసిన మాజీ ఉప సర్పంచ్ నాగరాజు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



కడప నగరంలో ఈనెల 27, 28,29, తేదీ లో జరగబోవు మహానాడు విజయవంతం చేసే దిశగా ఏర్పాట్లు శరావేగంగా జరుగుతుండడంతో గురువారం నాడు రాజంపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమ్మర్థి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మినీ మహానాడు నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గ టిడిపి నాయకుల నుండి విశేష స్పందన లభించింది ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలం నరవ కాటిపల్లి మాజీ ఉప సర్పంచ్ నాగరాజు హాజరయ్యారు ఈ సందర్భంగా జగన్మోహన్రాజును కలిశారు మాన్యశ్రీ మన ప్రియతమ నాయకులు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు గారు నారా లోకేష్ బాబు గారు ఆదేశాలతో మన రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు గౌరవనీయులైన జగన్మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మినీ మహానాడు మీటింగ్ జరిగినది రాజంపేట తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం కుటుంబ సభ్యులు అందరూ మినీ మహానాడులో పాల్గొనడం జరిగినది. మన పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు గారిని ఒంటిమిట్ట మండలం నరకాడపల్లి పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ బి నాగరాజు మాజీ బ్యాంకు అటెండర్ వి వెంకటసుబ్బయ్య మేస్త్రి వీరయ్య వి వెంకటేశు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



రెండు అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయానికి ఎదురుగా ఉన్న సంజీవ రాయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు .వేకువజామునే అర్చకులు స్వామివారికి అభిషేకాలు చేసి సుందరంగా అలంకరించారు. దర్శనం కోసం భక్తులను అనుమతించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు, ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు అర్చకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, అలాగే ఒంటిమిట్ట చెరువు కట్టపై, వెలసిన ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మరియు కడప చెన్నై జాతీయ రహదారి అయినా పోలు బుచ్చయ్య గారి పల్లి వద్ద వెలసిన పురాతనమైన శ్రీ శ్రీ శ్రీ వీరఆంజనేయస్వామి గుడి వద్ద అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి




ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)

హనుమాన్ జయంతి సంద ర్భంగా నిడివెలగల ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఉదయం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదన్ శర్మ మహా సంప్రోక్షణ, గణపతి పూజ ,శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకం, నాగవల్లిక ,ఆకు పూజ, సింధూర పూజ, ఆలయ ప్రాకారోత్సవం మొదలైన పూజా కార్యక్రమాలు జరుగబడ్డాయి. పూజా కార్యక్రమాలలో ఆలయ ధర్మకర్త లక్ష్మీనారాయణ రెడ్డి, కమల్ నాథ్ రెడ్డి, దంపతులు జోగి రెడ్డి దంపతుల పాల్గొన్నారు. హిమకుంట్ల, గురిజాల, కసుమూరు ,సింహాద్రిపురం, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు.

# రామాలయ నిర్మాణానికి 50వేల రూపాయలు చందా ఇచ్చిన మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల పట్టణంలోని మూలవీధి రామాలయ నిర్మాణమునకు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు 50000 రూపాయలు విరాళం ఇచ్చారు. ఇందుకుగాను మూలవీధి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని సుధాకర్ పిలుపునిచ్చారు. హనుమాన్ జయంతి రోజు స్వామివారికి దావతు సహకారం అది ఇవ్వడంలో నాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు పేర్కొన్నారు.



# వైయస్ షర్మిలా రెడ్డి అరెస్టు దుర్మార్గం చర్య: పిసిసి డెలిగేట్ శ్రీనివాస్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల




ఏపీ పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డిని అరెస్టు చేయడం దుర్మార్గపు చేయ అని పిసిసి డెలిగేట్ శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. విశాఖలో కార్మికులకు మద్దతుగా షర్మిల రెడ్డి చేపట్టిన చేపట్టిన దీక్షను పోలీసులు భగ్నం చేయడానికి ఆయన ఖండించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్య దేశంలో నిరసన చేసే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. ఆ హక్కును కాల రాయడం అప్రజాస్వామిక చర్య అన్నారు. కార్మికు లకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు అన్నారు. ఈ క్రమంలో విశాఖలో కార్మికులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ దీక్ష చేపట్టడం తప్పా అని ప్రశ్నించారు. షర్మిల రెడ్డి చేపట్టిన ఉక్కు దీక్షను భగ్నం చేయడం సహేతుకం కాదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వద్ద రాత్రి తొమ్మిది గంటల సమయంలో పోలీసులు ఒక్కసారిగా దీక్ష శిబిరం చుట్టు ముట్టి. తీవ్రవాదులకంటే గోరంగా ఆమె ను అరెస్టు చేసి గాజువాక పోలీస్ స్టేషన్ తరలించడం అప్రజా స్వామికమని వెల్లడించారు.

శాంతియుతంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల, కార్మికుల సమస్యల మీద ఆమరణ నిరాహార దీక్ష చేపడితే! ప్రభుత్వం పోలీసులు చేత దీక్షను భగ్నం చేసి షర్మిల రెడ్డిని అరెస్ట్ చేయడం ప్రభుత్వ అస మర్థతకు నిదర్శనమన్నారు. విశాఖ ఉద్యోగులు, కార్మికులకు మద్దతుగా చేపట్టిన షర్మిలా రెడ్డికి రాజకీయాలకతీతంగా ప్రజలందరూ సంఘీభావం తెలపాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి నియంత పాలనకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా షర్మిలా రెడ్డిపై బనాయించిన అక్రమ కేసు ఎత్తివేయాలని, అందు కు బేషరుతుగా క్షమాపణ చెప్పాలని శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల



హనుమాన్ జయంతి పురస్కరించుకుని పులివెం దుల లోని పలు ఆంజనేయ స్వామి గుడి కమిటీ ఆహ్వానం మేరకు పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి మొదట స్థానిక పాత మార్కెట్ సమీపంలో ఉన్న పడమర ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు తదనంతరం స్థానిక పిడబ్లుడి కాలనీలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సంతోషంగా ఉండాలని శ్రీ ఆంజనేయ స్వామి ని కోరడం జరిగినదని కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ , రాష్ట్ర మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి,మండల నాయకులు వేల్పుల రాము,పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, కౌన్సిలర్లు విజయ్ నాయుడు, కో ఆప్షన్ చంద్రమౌళి, టెంపుల్ ఛైర్మెన్ సుధీకర్ రెడ్డి, బాటరీ ప్రసాద్, కమిటి నిర్వాహకులు చలమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శోభాయాత్ర

ప్రజాభూమి పోరుమామిళ్ల :



శ్రీ హనుమత్ జయంతి సందర్భంగా మల్ల కత్తవ వద్ద వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ వారి ఆధ్వర్యంలో కాషాయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించబడింది. మహిళలు తలపాగాలు ధరించి, బైకులు నడపడం, శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ విరజానంద స్వాముల వారు స్వయంగా ఈ బైక్ ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ర్యాలీ అనంతరం దేవాలయంలో శ్రీ విరజానంద స్వామి ఆధ్యాత్మిక, సామాజిక విషయాలను భక్తులకు వివరించారు.. హిందుత్వ కార్యక్రమాలకు కేంద్రంగా నిలిచిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి పట్టణములోని అన్ని వీధులకు సంబంధించిన వ్యక్తులు సహాయ సహకారాలు అందించి ,ఈ దేవాలయాన్ని శక్తి కేంద్రంగా మార్చాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్, ఎస్ ఎస్ ఎఫ్, జనహిత, బిజెపి, జనసేన, టిడిపి, వైయస్సార్సీపి కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మానవత్వం చాటుకున్న టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి

## సోసెల్ మీడియా ద్వారా వచ్చిన వార్తకు స్పందించిన మండల నాయకులు

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం





బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లి పంచాయతీ ఎద్దులాయ పల్లి గ్రామానికి చెందినటువంటి పెగడ వెంకటేశ్వర్లు పుట్టుకతోనే అంగవైకల్యం కలిగి ఉండడంతో పూర్తిగా నడవలేని పరిస్థితి తన తల్లి కూడా పూర్తిగా మంచానికి పరిమితం కావడంతో కుటుంబ పోషణ భారం అయింది, దాతలు ఎవరైనా తమను ఆదుకోవాలని సోషల్ మీడియా ద్వారా తెలియజేయడంతో,స్పందించిన టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు బాధితులకు 5000 రూపాయల ఆర్థిక సాయం, ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా తమను ఆర్థికంగా ఆదుకున్న %దీ%.మఠం మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డికిపెగడ వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, చెన్నుపల్లి జయరామిరెడ్డి, గుజ్జు రామాంజనేయులు, పుటాల శివ యాదవ్, పాల్గొనడం జరిగింది

# మావోయిస్టు పార్టీకి పాత పేరు రాబోతుందా...( పీపుల్స్ వార్ పార్టీ అనే పేరు )

కొత్త దళపతి ఎవరు..:..? తిప్పిరి తిరుపతి అలియాస్ దేవోజి గాని మల్లోజుల వేణుగోపాలరావు అని పోలీస్ ఇంటిలిజెంట్ రాడార్లో చెక్కర్లు కొడుతున్న పేర్లు.

ప్రజాభూమి, ఉభయ గోదావరి జిల్లాల ఇన్చార్జ్



భాస్టర్ అడవుల్లో బుధవారం జరిగిన ఎదురుకార్పులలో మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరణంతో ఇప్పుడా స్థానంలోకి ఎవరు రానున్నారనే అంశంపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి. ప్రస్తుత మావోయిస్టు పార్టీకి నాధుడు ఉన్నాడా లేదా అనే పరిస్థితి ఎదుర్కొంటుంది. ఈ దశలో నంబాల కేశవరావు పోలీస్ ఎదురుకార్పుల్లో మృతి చెందడంతో మేధావి అయిన నాయకుడిని కోల్పోవడంతో ఆ స్థానం తీసుకోవడం కొత్తవారికి సవాళ్లతో కూడుకొన్న పనే అవుతుంది. ఈ క్రమంలో రెండు పేర్లపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టి పెట్టాయి.. అయితే కేంద్ర కమిటీ మావోయిస్టులో ముఖ్య నేత కోల్పోయిన వెంటనే రెండో నేతగా ఉన్న వ్యక్తులు ఆ పదవిని చేపట్టడం పరిపాటి. ఈ పరిస్థితుల్లో మావోయిస్టు కొత్త దళపతి ఎవరనే ప్రశ్నలు పోలీస్ ఇంటిలిజెన్సీ వర్గాలలో ప్రశ్నగా మిగిలిపోతున్న ఆ బత్తిని ఆ పార్టీ వెనువెంటనే భర్తీ చేస్తుందని మావోయిస్టు సిద్ధాంతాలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసు వర్గాలు భావిస్తున్నట్లుగా తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజి గాని మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను అనే వారు తెరపైకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం తిరుపతి మహేష్ సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధిపతిగా ఉంటున్నా... ఇది మావోయిస్టు పార్టీకి సాయుధ విభాగం వేణుగోపాలరావు పార్టీ సైదాంతిక విభాగానికి చీఫ్ గా పనిచేస్తున్నట్లు భావిస్తున్నరు. వీరిలో తిరుపతి దళిత వర్గానికి చెందిన వ్యక్తి కాగా వేణుగోపాలరావు అగ్రకులానికి చెందినవారై ఉన్నట్లు సమాచారం. అయితే తిరుపతి కేంద్ర నాయకత్వం పగ్గాలు చేపడితే పార్టీలో ఉన్న దళితులతో పాటు గిరిజన వర్గాలు ఆదివాసి వర్గాలు కూడా మద్దతు తెలిపే అవకాశాలు ఉన్నాయి. మావోయిస్టు పార్టీకి నాయకత్వం వహించిన మల్లోజుల కోటేశ్వరరావు నంబాళ్ళ కేశవరావుతో పాటు పోలీస్ ఎదురుకాల్పుల్లో మృతి చెందారు . బుధవారం జరిగిన అబూజ్ బర్డ్ అడవుల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో నంబర్ల కేశవ తో పాటు మావోయిస్టు పత్రిక అవాం ఈ జంగ్ ఎడిటోరియల్ బోర్డు సభ్యుడు నాగేశ్వరరావు ఏలియాస్ నవీన్ మావోయిస్టు కంపెనీ కాయిస్ 7 కమాండర్ ట్రిప్ కూడా ఈ కాల్పుల్లో మృతి చెందినట్లు పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి.

ఇలా ఉండగా ప్రస్తుతం మావోయిస్టు పార్టీకి దళపతిగా 62 సంవత్సరాల తిరుపతికి గాని 70 సంవత్సరాలు వయసున్న వేణుగోపాలరావు గాని పార్టీ పగ్గాలను చేపడితే వీరిద్దరూ కూడా తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారే అవుతారని అందులోనూ తిరుపతిది జగిత్యాల దాకా వేణుగోపాలరావు ది పెద్దపల్లి మావోయిస్టు సాయిధ పోరాట విభాగం నాయకుడివైపు మావోయిస్టులు ముగ్గు చూపుతారా లేదా సైదాంతిక విభాగం నాయకత్వానికి ఆమోదిస్తారా అన్నది కీలకమైన అంశం అని పోలీస్ ఇంటిలిజెన్సీ వర్గాలు భావిస్తున్నాయి. వీరిలో వేణుగోపాల్ కు పార్టీలో సీనియర్ నాయకులు మద్దతు ఉన్నట్లుగా తెలుస్తుంది ఎందుకంటే ఆయన పూర్వపు నాయకుడు మల్లోజు కోటేశ్వరరావు సోదరుడు ఇప్పటికీ పార్టీలో ఆయన్ను అతిపెద్ద నాయకుడిగానే భావిస్తుంటారు ఆ స్థానాన్ని వేణుగోపాల్ మాత్రమే భర్తీ చేయగలరని అంచనాలు ఉన్నాయి ఇప్పటికే పార్టీలో ఉన్న పాత తరం నాయకులు ప్రభుత్వంతో చర్చల కోసం ఆయుధాలు వదిలి లొంగిపోవడానికి సిద్ధంగా లేరని ఇంటిలిజెంట్ అధికారుల అంచనాలు వెల్లడిస్తున్నాయి. నంబళ్ళ కేశవరావు పోలీసులను హతమార్చే ఎన్నో ప్లాన్లను అమలు జరిపి తృతిలో పోలీసుల కనుసైకిలన్నీ తప్పించుకునేవారు. ఈ భారీ ఎన్కౌంటర్లో పోలీసులదే పై చేయి కావడంతో అనేకమంది పెద్ద నాయకులే నేలకొల్లు కోరిగారు అనే సమాచారం దేశంలో చెక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటివరకు బస్టర్ అడవులలో సుమారు 200 పైగా మావోయిస్టులు పోలీస్ ఎదురుకాల్పులలో మృతి చెందినట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. మావోయిస్టు పార్టీ దేశంలో పూర్తిగా నశించిపోయింది అనే అంశం దేశవ్యాప్తంగా ప్రచారంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న మావోయిస్టులు స్వయంగా పోలీసులకు లొంగిపోవడమే గత్యంతరం లేదా తిరిగి పోలీస్ ఎదురుకాల్పులలో మృతి చెందడమే మరో మార్గంగా లొంగిపోయిన మావోయిస్టులు వ్యాఖ్యానాలు చేస్తున్నారు. ఏది ఏమైనా మావోయిస్టు పార్టీకి నంబర్ల కేశవరో అలియాస్ బసవరాజ్ 70 సంవత్సరాలు మృతితో పార్టీలో మానసిక అధర్యం ఏర్పడిందని చెప్పవచ్చు ... గతంలో అయితే పీపుల్స్ వార్ పేరు ఉన్నప్పుడు మావోయిస్టులకు ఎక్కడ చూసినా వారిదే పైచేయిగా ఉండేది. నంబళ్ళ కేశవరావు మావోయిస్టు పార్టీకి నాయకత్వం వహించినప్పటి నుండి పీపుల్స్ పార్టీని మావోయిస్టు పార్టీగా రూపాంతరం గా మార్చి అనేక కష్టాలు నష్టాల్లో పడిపోయిందని మాజీ నక్సలైట్లు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా వచ్చే దళపతి పూర్వపు కొండపల్లి సీతారామయ్య నాయకత్వంలో ఉండే పీపుల్స్ వార్ పార్టీగా మార్చితే ఆ పార్టీకి ఉన్న పేరు నక్సల్ బరి పేరు యొక్క బలం తిరిగి పుంజుకుంటుందని అటవీ ప్రాంతం నుండి జనారణ్యం లో కూడా వెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి జరుగుతుందని అరణ్యంలో నక్సలైట్లు లేకపోతే ఆదివాసీలను గిరిజనులను దోచుకునే వ్యవస్థ వేర్లు వేసుకుని తిరిగి ఆయా ప్రాంతంలో ఆదివాసీలు దళితులు గిరిజనులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదంలో పడతారని మాజీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

## ఏపీఎస్ ఆర్టీసీ కార్గో పార్సిల్ సర్వీస్ ను ప్రారంభించిన డియంపి నరసింహులు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం తర్లుపాడు మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామం లో గల ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో గల మీ సేవ షేక్ యాసిన్ వద్ద కొత్తగా ఏ పి ఎస్ ఆర్టీసీ కార్గో సర్వీస్ ను గురువారం డి యం నరసింహులు ప్రారంభించారు ఈ కార్గో పార్సిల్ సర్వీస్ ను తర్లుపాడు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో టీ ఐ రమేష్ బాబు, కార్గో బుకింగ్ ఆఫీసర్ భాస్కర్ పాల్గొన్నారు

## కనుల పండుగగా హనుమాన్ శోభాయాత్ర





ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలోనిగత పది సంవత్సరాలుగా పలు హిందూ సంఘాలు మరియు విశ్వహిందూ పరిషత్ మరియు భక్తుల సహకారంతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కార్యక్రమాన్ని తర్లపాడు గల ఆంజనేయస్వామి గుడి దగ్గర నుండి చెన్నకేశవ స్వామి దేవస్థానం వరకు భారీ ర్యాలీతో నిర్వహించారు ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు అనంతరం అమ్మ శోభాయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు

## శ్రీ శక్తి పీఠంలో ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు





ప్రజా భూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తిపీఠం మహాక్షేత్రంలో శ్రీహనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త జన కామ్యసిద్ధ్యర్థం వెలసిన శ్రీ మళయాళ హనుమంతునికి శత సహస్ర నాగవల్లి దళార్చన (లక్ష తమలపాకులతో అర్చన), శత సహస్ర కదళీ ఫలములతో (లక్ష అరటిపండ్ల ) నైవేద్య సమర్పణ అంగరంగ వైభవంగా జరిగినది. లక్ష అరటిపండ్లు, లక్ష తమలపాకుల అలంకారంలో స్వామి భక్తజన వల్లభుడుగా దర్శనమిచ్చారు. అనంతరం శ్రీ తాపస మన్యుర్ పాశుపత పంచవక్త్ర హనుమత్ హోమము జరిగినది.పూజ అనంతరం లిపరమ పూజ్య శ్రీ సిద్దేశ్వరానంద స్వామి వారు మరియు పూజ్య మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామి వారు , వారి అమృత హస్తములచే ఫలములను భక్తులకు పంచి పెట్టడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు భక్తులు అధిక సంఖ్యలో బస్సులలో వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చి పాల్గొని గురుదేవుల ఆశీర్వచనములు అందుకున్నారు.తిరుపతి నగర పరిసర ప్రాంతాలలో ఉన్న అనాథాశ్రమములలో, ప్రభుత్వ ఆసుపత్రులలో మరియు నిరాశ్రయులకు అరటి పండ్లను అందించడం జరిగినది.

## ఘనంగా శ్రీ హనుమాన్ శోభ యాత్ర

ప్రజా భూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట కింద వెలసి ఉన్న శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ జయంతి పురస్కరించుకుని ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. శ్రీ హనుమాన్ శోభాయాత్రను ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు హనుమాన్ జండా ఊపి ప్రారంభించారు. శ్రీ అభ హస్త ఆంజనేయ స్వామి వారి దేవాలయం నుంచి బలిజపల్లి, రామచంద్రపురం, నడవలూరు, గుండోడు కణం రోడ్డు, కుప్పం బాదురు, శ్రీ శక్తి పీఠం పై అతి వైభవంగా శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ స్వామి మాట్లాడుతూ యువతలో భక్తి భావం పెంపొందించడానికి హనుమాన్ శోభాయాత్ర నిర్వహించామని, విజయానికి చిహ్నమైన హనుమంతుని ప్రతి ఒక్క యువత భక్తి భావంతో పూజించి వారి జీవితంలో విజయాలు అందుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, ఫౌండేషన్ సిబ్బంది, యువత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ పంచముఖఆంజనేయ స్వామికి 1108 లీటర్ల పాలుతో పాలాభిషేకం..!





ప్రజాభూమి, చంద్రగిరి:

మండల పరిధిలోని తొండవాడ పంచాయతీలో ప్రతిష్ఠించబడి ఉన్న శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళీ పీఠం ఆవరణములో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామికి హనుమాన్ జయంతి సందర్భంగా 1108లీటర్లపాలతో పాలాభిషేకంనిర్వహించారు.ఈ క్రమంలో భాగంగా గురువారం ఉదయం 6-3ంగం" లకు కలశ ప్రతిష్ట,మూలవిరాట్ అభిషేకం,ఉదయం 9 గంటలకు కదళీ ఫల హోమం నిర్వహించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామివిశ్వ రూపమైన హనుమంతేషుడు పంచముఖములనగా వానర,నరసింహ, గరుత్మంత, వరాహ, ఖగరాట్అని అర్థం.పురాణాలలో మహిమాన్విత మైన ఈ స్వామిని11వ రుద్రవతారుడుగాపేర్కొని పంచముఖ ఆంజనేయ స్వామికి1108 లీటర్ల పాలతో పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 30 అడుగులఆంజనేయస్వామికి చేగు గోవర్ధన గుప్త పూలమాల సమర్పించారు. 30 అడుగుల ఆంజనేయ స్వామికి కేసర్ల పాపయ్య శెట్టివస్త్రాలు సమర్పించారు. అనంతరంవడ్డీ కాసుల గోవింద నాయుడు జ్ఞాపకార్థం వారి కుమారులు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం 5-00 గం" లకు శ్రీ ఆంజనేయ స్వామివారిని ఆలయ ప్రదర్శనం నిర్వహించారు. సాయంత్రం 6-00 గం" లకు శ్రీషిరిడి సాయి భజన బృందంచేభజనకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా వీరంగారి రమేష్ రెడ్డి,ధనంజేయరెడ్డి,డి.అహల్య,జి.గోవిందరెడ్డి, పి.కేశవుల రెడ్డి, కొమ్మినేని సోమశేఖర్ నాయుడుకు ఆలయపీఠాది పతిపూజారి సూరి స్వామి,కార్యానిర్వాహకులు పూజారి శివశంకర్ ప్రసాద్ లు తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించిరి.

## వైసిపి పార్టీ సర్పంచ్ లు ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో టిడిపి పార్టీలో చేరిక..!

**చిగురువాడ, కె.సి పేట, పద్మావతిపురంసర్పంచ్ లను, కార్యకర్తలను, టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పులివర్తి నాని..**





ప్రజాభూమి, చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం, పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చిగురువాడ, కె.సి పేట, పద్మావతిపురం సర్పంచ్ లు తన అనుచరవర్గంతో వైసీపీ నుండి టిడిపిలో చేరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేసిన అభివృద్ధిని చూసి, టిడిపి పార్టీలో చేరామన్న వైసిపి సర్పంచ్ లు. తిరుపతి రూరల్ మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమక్షంలో వైసిపి పార్టీ నుండి వచ్చిన సర్పంచ్ లకువారి అనుచరుగణానికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చిగురువాడ, కె.సి పేట, పద్మావతిపురం సర్పంచ్ లుపంచాయతీలో తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమం శ్రేయస్సు కోసం పాలన కొనసాగిస్తుందని తెలిపారు. గత వైసిపి పాలకులకు,ఇప్పుడున్న కూటమి ప్రభుత్వ పాలకులకు, చాలా వ్యత్యాసం ఉందని, గతంలో రాక్షస పాలన కొనసాగిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని తెలిపారు. చెవిరెడ్డి పాలనలోపంచాయతీలలో వారి కుటుంబ పాలన కొనసాగించారు తప్ప పంచాయతీలు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో సర్పంచులు జ్యోతి రాజేంద్ర, పిపాసి, ప్రదీప్ రెడ్డి లను పార్టీలో చేరాలని కోరగా గత వైసిపి పాలకులు చెవిరెడ్డి వలన పార్టీలో చేరలేదన్నారు. తిరుపతి రూరల్ మండలంలో ఇంటి పట్టాలు లేనివారికి ఇంటి పట్టాలు, రేషన్ కార్డులు, పింఛన్లు ఇస్తాం అని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని. చంద్రగిరి నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, సర్పంచులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 2047 నాటికి సర్క్యూలర్ ఎకానమి 2 ట్రిలియన్ల కు చేరుకుంటుంది

**దేశంలోనే సర్క్యూలర్ ఎకానమి ని మన రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలపాలి**

**నేడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ మన రాష్ట్ర విధానం**

**మరో ఆరు నెలల్లో సర్క్యూలర్ ఎకానమి పై రూట్ మ్యాప్ సిద్ధం**

**కొమ్మారెడ్డి పట్టాభిరామ్, చైర్మన్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్.**



ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:

2047 నాటికి సర్క్యూలర్ ఎకానమి 2 ట్రిలియన్ లకు చేరుకోవడం ఖాయమని, 2030 నాటికే రూ. 4వేల కోట్లకు పైగా ఆదాయం పొందేలా ప్రణాళికలు సిద్ధం చేసి ఇప్పటికే ఆచరణలో పెట్టామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జీరో వేస్ట్ పై సర్క్యూలర్ ఏకానమి థీమ్ తో విజయవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో రెండు రోజుల వర్క్ షాప్ ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ దేశంలోనే సర్క్యూలర్ ఎకానమిలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపటానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ స్థానంలో నేడు మన రాష్ట్రం స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానం లో దూసుకుపోతుందని అన్నారు. దేశంలోనే వేస్ట్ మేనేజ్ మెంట్ లో భాగంగా సర్క్యూలర్ ఎకానమి పై ఒక విధానం రూపొందించిన మన రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రాబోయే ఆరు నెలల్లో రోడ్ మ్యాప్ సిద్ధం చేసి సర్క్యూలర్ ఎకానమి ని అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని హామి ఇచ్చారు. రీసైక్లింగ్ ఇండస్ట్రీస్ ఏర్పాటుతో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. అందుకనే మన ముఖ్యమంత్రి జీరో వేస్ట్ పై దృష్టి సారించి అద్భుత ఫలితాల సాధనకు కృషి చేస్తున్నారని వివరించారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే చెత్త నుండి సంపద సృష్టిస్తున్నామని తెలిపారు.

ఎన్విరాన్ మెంట్, ఫారెస్ట్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. అనంత రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ తో అభివృద్ధి సాధిస్తాం అని విజన్ తో గుర్తించి ఉమ్మడి ఏపీలో బీజం నాటిన విధంగానే జీరో వేస్ట్ పై సర్క్యూలర్ ఎకానమి పై ముందుగానే విజన్ తో అడుగులు వేశారని, అది ఇప్పుడు మొక్కై ఎదుగుతుందని, త్వరలోనే ఫలితాలు అందుకుంటామన్నారు. మన ప్రకృతి మనకు అందించిన ఖనిజ సంపద మనం తవ్వి వాడే కొద్ది ఒక దశ దాటిన తరువాత తరిగిపోతుందని, కాని ఆ ఖనిజ వేస్ట్ ను రీసైక్లింగ్ చేసే ఆలోచనే సర్క్యూలర్ ఎకానమి అని వివరించారు. రీసైక్లింగ్ కు సంబంధించిన నిబంధనలు గతంలోనే ఉన్నాయని, వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించామని, నేడు వాటి అమలుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ నిబంధనలు అభివృద్ధి సాధించడానికే కాని ఇబ్బందులు పెట్టడానికి కాదన్నారు. రీసైక్లింగ్ ను సక్రమంగా వినియోగిస్తే వ్యర్థాల నుండి సంపద సృష్టి జరుగుతుందన్నారు.

ఏపీపీసీబీ చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వ్యర్థాలను పునర్ వినియోగం లోనికి తీసుకవచ్చి ఆర్థికరంగాన్ని పరిపుష్టం చేసేందుకు , పర్యావరణ పరిరక్షణకు , ఉపాధి కల్పనకు రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించి అందరి సూచనలు, సలహాలను, కార్యాచరణ రూపొందించి నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. సర్క్యూలర్ ఎకనమీ ద్వారా కొత్త పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు ఈ జాతీయ స్థాయి వర్క్ షాప్ దోహదపడుతుందన్నరు. వర్క్ షాపుకు దేశంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన పారిశ్రామిక వేత్తలు, శాస్త్రవేత్తలు, బ్యాంకర్లు హాజరవడం హర్షనీయమన్నారు. పరిశ్రమలలో వ్యర్థాలు రాకుండా చేయడం ఒక ఎత్తు అయితే ఆ వ్యర్థాలను పునర్ వినియోగం చేయడం మరొక ఎత్తు అని అన్నారు. సర్క్యూలర్ ఎకానమి పై ఏపీ ప్రభుత్వం ఒక పాలసీ తీసుకరానుందన్నారు. ఎలక్ట్రానిక్, బ్యాటరీలు, పాత వాహనాలను రీ సైక్లింగ్ చేసే సమగ్ర ప్రణాళిక ప్రస్తుతం మన రాష్ట్రం లో అందుబాటులో లేదని, అలాగే వ్యర్థాలు ఎంత ఉత్పత్తి అవుతున్నాయి అన్న అంచనా కూడా లేదన్నారు. మన రాష్ట్రంలో వ్యవసాయ వ్యర్థాలతో కంప్రెసర్ బయోగ్యాస్ తయారు చేందుకు రూ. 500 కోట్ల రూపాయలతో రిలయన్స్ కంపెనీ ఇప్పటికే ప్లాంట్ లను ఏర్పాటు చేస్తుందన్నారు.

కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ శరవణన్, గౌతమ్ మెహ్రా, బీఎస్-ఎస్ ప్రసాద్, ఏపీఈఎంసీ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, వరలక్ష్మీ, సంజయ్ మెహతా, మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, స్టాక్ హోల్డర్స్, పరిశోధన సంస్థల ప్రతినిధులు, వేస్ట్ రీసైక్లర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఏపీపీసీబీ ప్రధాన కార్యాలయ అధికారులు , జోనల్ మరియు రీజనల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ పునః ప్రారంభం

**- దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్**

**- రేషన్ దుకాణాల ద్వారా అత్యంత పారదర్శకంగా సరుకుల పంపిణీ**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:

రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని పునఃప్రారంభించి కార్డుదారులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని.. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడి వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని, పంపిణీలో డీలర్లు అత్యంత పారదర్శకత పాటించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.

రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీపై గురువారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పౌర సరఫరాల అధికారులు, రేషన్ దుకాణాల డీలర్లు, డీలర్ల



అసోసియేషన్ల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేసేందుకు పూర్తిస్థాయిలో మాసాంతానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రేషన్ దుకాణాల ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థపై కార్డుదారులకు అవగాహన కల్పించాలన్నారు. రేషన్ దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు సేవలందించేలా చూడాలన్నారు. గౌరవ ప్రజాప్రతినిధులు రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని,ఇందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన విధంగా స్టాక్‌ను నిర్వహించడం, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన కొలతలతో సరుకులు పంపిణీ చేయడం, కార్డుదారునికి ఈ-పోస్ రిసీట్ అందించడం వంటివి చేయాలన్నారు. ధరలు, స్టాక్ బోర్డులను సరైన విధంగా ఏర్పాటుచేయాలన్నారు. ఏదైనా సాంకేతిక సహకారం కావాలంటే టీమ్‌లు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ-పోస్, వెయింగ్ మెషీన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సేవల విషయంలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండేలా చర్యలు తీసుకుంటోందని, నేరుగా ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకొని, ఎప్పటికప్పుడు విశ్లేషించడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో నిబద్ధతతో రేషన్ దుకాణాలు కార్డుదారులకు సేవలందించాలని, లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేసేలా సరుకులు పంపిణీ విధానాన్ని అమలుచేయాలని సూచించారు. ఏపీఎస్‌టీపీడీఎస్ (నియంత్రణ) ఆర్డర్, 2018 ఉల్లంఘనలకు కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

సమావేశంలో డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు చల్లా లక్ష్మీనారాయణరెడ్డి, ఎన్.లక్ష్మణబాబు, డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎం.వెంకటరావు, జిల్లా ప్రెసిడెంట్ యు.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పి.శివప్రసాద్, జిల్లా ట్రెజరర్ ఎం.భూషణం, పౌర సరఫరాల డీటీలు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677